

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
మంగళవారం , 09 డిసెంబర్ 2025
పేజీలు 14


కథనం 1

# అధికార పార్టీలో కొట్రాజు!?

## న్యాయవాది తమ్ముడిని అడ్డం పెట్టి వక్ర పనులు



దేవాదాయ భూమిలో అధికార పార్టీని అడ్డంపెట్టి నిర్మాణం ఇలా

రెవెన్యూ రికార్డుల్లో దేవాదాయ భూమిగా స్పష్టంగా ఇలా..

కాళ్లకు చెప్పుల్లేవు. నాడు అద్దె కొంపలో జీవితం. జేబులో చిల్లి గవ్వ లేకున్నా అడ్డంగా సంపాదించారట. అది కూడా కొందరు నాయకులను అడ్డంపెట్టి ఎదగడం అంటే అంత ఆషామాషి కాదు.. రాజకీయ అతి తెలివితేటలే పెట్టుబడిగా తమ్ముడిని న్యాయవాదిగా మార్చేసిన అన్న అంటి ముట్టని రాజకీయాలతో అనంత పరిధిలో కబ్జాల పర్వం సాగిస్తున్నాడని అత్యంత విశ్వసనీయ సమాచారం. ఎవరు అతను అని "మేజర్ న్యూస్" పరిశీలన చేయగా కొన్ని విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి.

- తప్పుడు ధ్రువపత్రాలతో దేవాదాయ భూమి హాం ఫట్
- అర్బన్ పరిధిలో పలుచోట్ల భూ అక్రమణలు
- చేసేపనికి సంపాదించిన ఆస్తులకు పొంతనేది?
- ఇది కూటమి పార్టీకి నష్టం చేకూరుస్తున్న ఓ నాయకుని వ్యవహారం

03 పేజీలో

అనంతపురం, మేజర్ న్యూస్



## పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి..

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహే శ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 498 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.


మిగతా 4లో


- కలెక్టర్ దృష్టికి పోయినా ఫలితం శూన్యం
- షెక్షాకు కనెకల్, అక్బర్ వలికి సింగనమల
- కలెక్టర్ ఓ ఆనంద్ నిజాయితీకి ఇదో మచ్చ?
- అమ్ముడుపోయి నత్త నడకగా సిఐడి విచారణ

జిల్లా పరిషత్‌లో ఫేక్ సర్టిఫికెట్లతో అంచెలంచలుగా అందలమెక్కిన ఉద్యోగులు కొందరు ఉన్నారు. వీరిపై గతంలోనే సిఐడి అధికారులు విచారణ కూడా సాగించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆ నకిలీ వాళ్లకే అకౌంట్ టెస్ట్ పాస్ కాకున్నా, ఏపీకి సమానం కానీ కర్ణాటక షార్ట్ హ్యాండ్ ఫేక్ టైప్ రైటింగ్ సర్టిఫికెట్లు పెట్టుకున్న, చదివిన ప్రతి విద్య అర్హత సర్టిఫికెట్లు నకిలీవని తెలిసినా ఏకంగా డిప్యూటీ ఎంపీడీవోలుగా అవకాశం కల్పించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతుల్లో

# నకిలీ గాళ్ళకు పెద్దపీట!






అకౌంట్ టెస్ట్ 1 పాస్ కాకున్నా అయినట్లుగా తన ఎస్ ఆర్ లో తానే లిఖించుకున్న షెక్షావలి

ఇదే విషయంపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు పలువురు జర్నలిస్టులు, కుల సంఘాల నాయకులు జడ్పీలో జరుగుతున్న అవినీతిపై లిఖిత పూర్వకంగా, పలు ఆధారాలతో ఫిర్యాదు కూడా చేశారు. అయితే ఆ జిల్లా స్థాయి ఉన్నతాధికారి పరిస్థితి చేతులు కాల్చుకొని ఆకులు పట్టుకున్నట్లుగా తయారైందని గమనించాడో ఏమో మరి, దీర్ఘకాలికంగా కలెక్టర్ వద్ద సీసీలుగా పాతుకు పోయిన వారి సలహా మేరకు అవినీతి అక్రమాలు మామూలే అన్నట్లుగా వ్యవహారం మారింది.

జడ్పీ లోని అవినీతి అక్రమాలకు ఆ సీసీలే ప్రధాన కారణం అన్న విషయాన్ని ఆ జిల్లా కలెక్టర్ తెలుసుకోకుండా తానా అంటే తందానా అన్నట్లుగా మరింత అవినీతి అక్రమాలకు ఆజ్యం పోస్తున్నట్లు స్పష్టమవుతుంది.





షేక్షావలి క్రియేట్ చేసుకున్న ఫేక్ పదవ తరగతి టీసీ

- ఎంత అవినీతి చేసినా ఏమి కాదంటున్నా పలువురు ఉద్యోగులు
- ఘాడ నిద్రలో అవినీతి నిరోధక శాఖ అధికారులు

03

అనంతపురం, మేజర్ న్యూస్



## దీపిక'మ్మకు జోహారు.

- మడకశిర ముద్దుబిడ్డ దీపికకు ఘన సన్మానం.
- మడకశిరను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత దీపికమ్మకే దక్కుతుంది.
- అందుల మహిళల క్రికెట్ ప్రపంచ కప్ గెలుపు చరిత్రలో చిరస్మరణీయం.
- మడకశిరలో భారీ బహిరంగ ర్యాలీ, సన్మాన సభ కార్యక్రమం.
- హాజరైన మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సినీ హీరో సాయికుమార్, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర, మేజర్ న్యూస్: మహిళ అంధుల ప్రపంచ టి20 టోర్నమెంట్ లో భాగంగా శ్రీలంకలో జరిగిన మొదటి మహిళా అందుల టీ 20 వరల్డ్ కప్ పోటీలలో టీమిండియా నేపాల్ ను ఓడించి విజేతగా నిలిచి మన భారతదేశానికి ప్రపంచ కప్ తెచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మడకశిరకు కెప్టెన్ దీపిక విచ్చేసిన సందర్భంగా స్థానిక పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద నుండి వేలాదిమంది

04

## నేడు డయల్ యువర్ ఎస్ ఈ

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** డయల్ యువర్ ఎస్ ఈ కార్యక్రమాన్ని ప్రతినెల రెండవ మూడవ మంగళవారం రోజు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్ తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఉంటే ఉదయం 10 గంటల నుంచి 11 గంటల 30 నిమిషాల వరకు 08554 272943 9154790350 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీవో నందకుమార్‌కు సత్కారం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దిగువ శ్రేణి ఉద్యోగిగా విధుల్లో చేరిన గుర్రం నందకుమార్ పదోన్నతి పొంది విడపనకల్లు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకోవడం హర్షనీయమని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్లు తెలిపారు. నియోజకవర్గ స్వచ్ఛభారత్ మండల కోఆర్డి నేటర్లు సోమవారం డిప్యూటీ ఎంపీడీవో నందకుమార్ ను ఘనంగా సత్కరించారు. ఉరవకొండ స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, వజ్రకరూర్ కోఆర్డినేటర్ శివశంకర్, విడపనకల్లు కోఆర్డినేటర్ వన్నూరప్ప నందకుమార్ కు శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, నియోజకవర్గానికి విస్తృత సేవలు అందజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ గ్రామపంచాయతీ శానిటరీ మేస్త్రి నాగరాజు, మండల పరిషత్ సబార్డినేట్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయంను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** డిప్యూటీ ఎంపీడీఓగా విధుల్లోకి చేరిన రోజే బెలుగుప్ప, ఎర్రగుడి సచివాలయం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబా టులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవో ఏకంబరేశ్వ రయ్యను ఎర్రగుడి టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, స్టోర్ డీలర్ ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి మరియు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, ఉమా శంకర్ పూలమాల వేసి శాలువతో సన్మానించారు. అనంతరం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోండి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోరారు. గుంతకల్ పట్టణంలోని ఆర్డీవోకు డెమోక్రసీ నాయకులు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ..అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాలలో రైతులు పండిస్తున్న అరటి పత్తి మొక్కజొన్న ఉల్లిగడ్డలు పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం పై పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఘోర వైఫల్యం చెందిందని మండిపడ్డారు. దీనితోనే అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు పేర్కొన్నారు. వ్యాపారస్తులు మండి ఓనర్లు కుమ్మక్కై అరటి కిలో రూపాయి రెండు రూపాయలకు కొనుగోలు చేస్తుండడంతో పంట మీద పెట్టిన పెట్టుబడులు కూడా రైతులకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో తోటలోని అరటిపంటను జెసిబి లతో తొలగించుకోవడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన కమిటీ కార్యదర్శి బి సురేష్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి రాందాస్ ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి బాషా నారాయణ రామంజి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు జగదీష్‌ను పరామర్శించిన మాజీ ఎంపీ



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొమ్మగానపల్లి వంకతాండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ నాయక్, తన పొలంలో వ్యవసా య పనులకు వెళ్లి విద్యుత్ శాఖకు గురై కళ్యాణదుర్గం పట్టణంలోని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య జగదీష్ నాయక్ ను హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అధైర పడకుండా ధైర్యంగా ఉండాలని, మాజీ ఎంపీ తలారి రంగయ్య జయ నాయక్ సూచించారు.

# కేంద్రం విద్యుత్తు, వ్యవసాయ బిల్లులు తీసుకురావడం దుర్మార్గం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలో ఉన్న విద్యుత్తు, వ్యవసాయ రంగాలను తన గుప్పెట్లోకి తీసుకోవాలనుకోవడం దుర్మార్గపు చర్యగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్తు బిల్లు 2025, విత్తన బిల్లు 2025 కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు కేంద్రం తీసుకొచ్చిన బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తీసుకొస్తున్న బిల్లులు పూర్తిగా ప్రవేట్ కంపెనీలకు ఉపయుప్తంగా ఉన్నాయని గుర్తు చేశారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఉండదని, దళిత గిరిజనులు, పేద సామాజిక తరగతులు, బలహీన వర్గాలు ప్రభుత్వం అందించే రాయితీ విద్యుత్ కు దూరమవుతారని వాపోయారు. కేంద్రం తీసుకొస్తున్న విత్తన బిల్లు 2025 ప్రైవేట్, కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాల కోసమేనని వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్వదేశీ, విదేశీ విత్తన కంపెనీల రక్షణ కొరకు మాత్రమే ఈ బిల్లులు తీసుకొస్తున్నట్లు విమర్శించారు. నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాల వల్ల పంటలు దెబ్బతింటే రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించే బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదని గుర్తు చేశారు. ఇలాంటి బిల్లులతో రైతులకు ఇలాంటి ప్రయోజనం ఉండదని, కేవలం ప్రైవేట్ వ్యక్తుల కంపెనీలకు అనుకూలమని చెప్పారు. రాష్ట్రాల హక్కులు హరించే ప్రయత్నాన్ని కేంద్రం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, సీనప్ప, సురేష్, సూరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి మోడల్ పరీక్ష పత్రాలు ఆవిష్కరణ



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యుటిఎఫ్ ) ముద్రించిన పదో తరగతి మాదిరి ప్రశ్నాపత్రాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని చాబాల సర్పంచ్ మల్లెలు జగదీష్, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతినిధులు శ్రీధర్, గిరిధర్ ఆకాంక్షించారు. సోమ వారం మండలంలోని చాబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ముద్రించిన పదో తరగతి మోడల్ పరీక్ష పత్రాలను సర్పంచ్ జగదీష్ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను క్రమశిక్షణతో చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముల్లాలాలు సాహెబ్, గ్రామ పెద్దలు లేపాక్షి, పాఠశాల హెచ్ఎం ఎం బిఎల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకేజీతో మహిళకు తీవ్ర గాయాలు, దెబ్బతిన్న ఇళ్ళు

### -ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు బాధితుడు వినతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం చెయ్యేడు గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకేజీతో మంటలు వ్యాప్తించి తీవ్రంగా గాయపడిన మహిళ సాలమ్మ కుటుంబాన్ని, గ్యాస్ ప్రమాదంలో దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం అందించాలని బాధితులు చియ్యేడు రామకృష్ణ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. కూలి పనులు చేసుకునే సాలమ్మ గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుం దని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం తో పక్కనే ఉన్న మా ఇళ్ళు.. దెబ్బతిని కూలెందుకు సిద్ధంగా ఉన్నాయని.. దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

**కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం, అనారోగ్యానికి గురైన బాధితులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. యాటకలు గ్రామానికి చెందిన, గరుడాపురం ధనుంజయకు 25,833 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుడు తండ్రి బ్రహ్మయ్యకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఏకాంబరేశ్వరయ్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో (జిఎస్ డబ్ల్యూ ఎస్) డిప్యూటీ ఎంపీడీవోగా ఎం. ఏకాం బరేశ్వరయ్య సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధుల నిర్వర్తిస్తూ పదోన్నతిపై బెలుగుప్ప డిప్యూటీ ఎంపీడీవో వచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో గా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల తీరుస్తానని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవోకు ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున డిప్యూటీ ఎం పీడీవో కు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో కృష్ణ నాయక్, ఈఓఆర్డి గోపాల్, పంచాయతి కార్యదర్శి మంజునాథ స్వాగతం పలికారు.

## పల్స్ పోలియో కార్యక్రమం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పీహెచ్ సీ నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించి సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ మండలంలో ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని సూపర్వైజర్ పద్మజ తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహాలు బాలికల విద్య రక్షణ మరియు అభివృద్ధికి కాకుండా వారి కలలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి అంగన్వాడి కార్యకర్త ప్రయత్నించాలి. గ్రామాలలో జరిగే బాల్యవివాహాలను అరికట్టాలని తెలియపరిచారు. పిహెచ్ సి డాక్టర్ ఆసియా, పీహెచ్ఎన్ కమలమ్మ, హెల్త్ సూపర్వైజర్ లీలావతి, ఎంఎల్పిహెచ్, ఎఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ సందేశ యాత్రలో పాల్గొన్న భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** భారత రత్న మాజీ, ప్రధాని అజాతశత్రువు అయి న అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి, జన సమీకరణకై కళ్యాణ్ దుర్గం వ్యాప్తంగా కసురత్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో భాజాపా నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ నెల 12 నుంచి అనంతపురం నగరంలో జరగనున్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహావిష్కరణలో విజయవంతం చేయాలని కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు, ఆంజనే యులు, మండల కన్వినర్ గుడిసె పాతన్న, ఆదినారాయణ, తిప్పేస్వామి, నాగరాజు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పొట్ట కొడుతున్న హెడ్మాస్టర్‌ను సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో అయ్యప్ప నగర్‌లో ఉన్నటువంటి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించలేక విద్యార్థులకు సరిపడా మెనూ ప్రకారంగా భోజనం అందించడం లేదు అదేవిధంగా బాత్రూమ్స్ ఉన్నప్పటికీ కూడా వాటికి బీగాలు వేసుకొని బీగాలు తీయకుండా విద్యార్థులు బయటకు వెళ్లే పరిస్థితి అక్కడ నెలకొంది ఆఖరికి ఉపాధ్యాయులు కూడా వాష్రూమ్స్ కి వెళ్లాలంటే బయటకు వెళ్లే పరిస్థితి నెలకొంది తాగునీరు సౌకర్యం కూడా బయట నుంచి వాటర్ బాటిల్స్ బయట నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా అసభ్యకరంగా మాట్లాడుతూ దుర్భాషలాడుతూ మాట్లాడుతున్నటువంటి పరిస్థితి ఉంది అక్కడున్నటువంటి ఆరో ప్లాంట్ కూడా పనిచేయడం లేదు గతంలో కూడా ఈ హెడ్మాస్టర్ పై మూడు సార్లు సస్పెండ్ కావడం జరిగింది దీనిపైన విచారణ చేసి హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదం డ్రులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి ఎంఈఓ సోమశేఖర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించడం జరిగింది దర్యాప్తు చేసి హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు సిలోయం ఏజి చర్చ్ నందు నిర్వహించారు. అందులో భాగంగా సపోజ్ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి .. యేసు క్రీస్తు జన్మ విధానము ఆయన మానవాళి రక్షణ కోసం చేసిన కార్యాలను జ్ఞాపకం చేసుకోని, ప్రభువుని స్తుతించారు. కార్యక్రమానికి ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ రెవ.యం. తిమోతి రావు పాల్గొని వాక్యసందేశం అందించారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ యెషయా, వైస్ ప్రెసిడెంట్ సి.అనిల్ కుమార్ సెక్రటరీ, పాస్టర్ వరప్రసాద్, పాస్టర్ కురియన్ డానియల్ సలహాదారులు రెవ నెహెమ్యా నాయక్,రెవ ప సచార్, రెవ. ప్రతాప్ కుమార్ పాస్టర్ ఆడమ్, పాస్టర్ కొండయ్య, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి పాస్టర్స్ వారి కుటుంబాలతో పాల్గొన్నార ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి పాస్టర్స్ కు బహుమతులు అందించారు.

# “ రాజ్యాంగ నిర్మాతకు రైల్వే ఘన నివాళులు..”



**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, 33 డిగ్రీలు కలిగిన విశ్వవిజ్ఞాని భారతరత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి రూపకల్పన చేసిన తన రాజ్యాంగం ద్వారా దేశానికిదశదిశలు చూపిన గొప్పమహనీయుడని వక్తలుఅన్నారు. డాక్టర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని గుంతకల్లు రైల్వే డివిజన్ స్థానిక రైల్వే ఇన్స్ టిట్యూట్ లో సోమవారం అధికారికంగా నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో సభికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వినమ్రతలతో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురువక్తలు మాట్లాడుతూ అంబెద్కర్ విద్యావేత్తగా, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయతత్వవేత్తగా, సామాజిక సంఘ సంస్కర్తగా, రాజ్యాంగనిర్మాతగా అంబేద్కర్ భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్పమహనీయుడన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితుల, అణగారిన వర్గాల ప్రజలకోసం అహర్నిశలు అలు పెరుగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో సి ఎం ఎస్ డాక్టర్. జీ.వేణు గోపాల్ రెడ్డి, డిపిఒ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్, ఏపిఓలు కల్పన, శైలాసుధాకర్, రైల్వే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అదనపు డివిజనల్ కార్యదర్శి జీ ఎస్ కిశోర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, డీజల్ షెడ్ బ్రాంచి కార్యదర్శి తిక్కస్వామి, కార్మిక సంఘాల డివిజనల్ కార్యదర్శులు ప్రభాకర్, విజయ కుమార్, రైల్వే ఇన్స్ టిట్యూట్ కార్యదర్శి యల్లప్ప,వెల్ఫేర్ ఇన్స్ స్పెక్టర్లు విజయకుమార్, మీనాకుమారి,రంగయ్య,సుదీప్,ఆయా విభాగాల ఉన్నతాధి కారులు, అధిక సంఖ్యలో రైల్వే, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణంలో సోమ వారం పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బేతాపల్లి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పల్స్ పోలియో డిసెంబర్ 21న జీరో టు ఐదు సంవత్సరాలు పిల్లలకు నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అంగన్వాడి టీచర్లకు పలు సూచనలు వివరించారు. మొదటి దినం వచ్చిన పిల్లలకు రెండు చుక్కలు చేస్తున్నట్లు అదేవిధంగా రెండవ దినం ఇంటింటికి వెళ్లి పెళ్లి అందులో పిల్లలు ఉన్నారా లేదా ఉంటే వారి వయసు పరిశీలించి పోలియో చుక్కలను వేయించుకున్నారా అనే వాటిపై సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అర్బన్ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. వీటితోపాటు వాళ్ళ సూచనలను తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్, యు కి హెచ్ సి జిగ్నేపల్లి మెడికల్ ఆఫీసర్ అయిషా, జంగాల కాలనీ మెడికల్ ఆఫీసర్ రమ్యతో పాటు డాక్టర్లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్స్, అంగన్వాడి సూపర్వైజర్స్, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీలో కాట్రాజు!?

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం నగరంలోని మూడవ డివిజన్ టిడిపి బూత్ కన్వీనర్ గోపాల్ అల్లుడుగా ఉన్న నాగరాజు తారకపురం కొట్టాలు మూడవ సందులో దేవాదాయ శాఖకు సంబంధించిన సర్వేనెంబర్ 136 లో విలువైన భూమిని ఆక్రమించి గృహ నిర్మాణం చేపడుతున్నారని తెలిసింది. ఈయనే ఇలాగ ఉంటే ఇతని సోదరుడు న్యాయవాది కాక మునుపే అనంతపురం నగరంలోని మారుతి నగర్‌లో మున్సిపాలిటీ వార్డ్ ప్రజాప్రతినిధికి సంబంధించిన 10సెంట్ల స్థలాన్ని ఆక్రమించారన్న ఆరోపణలు ఉన్నాయి. అది కూడా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి వేరొకరికి ( ఇతని అన్న నాగరాజు అనుచరుల మీద) రిజిస్ట్రేషన్ చేయించారని సమాచారం. ఈ విషయం గమనించిన అప్పటి వార్డు ప్రజాప్రతినిధి అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేశారని సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రముఖ సీనియర్ న్యాయవాది శేషాద్రి మరణం వెనక కూడా ఇతని హస్తం ఉందని, దివంగత న్యాయవాది ఆస్తులకు ఇతనే బినామీ అన్నట్లుగా ఆరోపణలు కూడా ఉన్నాయి. వేణుగోపాల్ నగర్ లోని తారకాపురం కొట్టల డోర్ నెంబర్ 18-1-709నివాసమున్న ఇళ్లు దొంగ పట్టాలతో ఆక్రమించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాే ప్రతిదీ ప్రస్తుత అధికార పార్టీ టిడిపిని అడ్డం పెట్టుకొని పలు వక్ర కార్యక్రమాలు వెలగబెడుతున్నట్లు సమాచారం.

# నేడు తిరుపతి-షిరిడి రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రసిద్ధిపుణ్యక్షేత్రాలు, తీర్థస్థలాలైన తిరుపతి-షిరిడి- తిరుపతిమధ్య కొత్తగా ప్రవేశపెట్టిన వీక్లీఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులను రైల్వేశాఖ మంగళవారం లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతిలో మంగళవారం ఉదయం జరిగే కార్యక్రమంలో రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ రిమోట్ వీడియో లింక్ ద్వారా ప్రారంభోత్సవ రైలును లాంఛనంగా ప్రారంభిస్తారు. తిరుపతి నుంచి బయలుదేరే నంబర్ 07425 ప్రత్యేకరైలు సాయినగర్ షిరిడీకి బుధవారం సాయంత్రం 06:35 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో సాయినగర్ షిరిడీ నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07426 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ ఈనెల 10న బుధవారం రాత్రి 10:20 గంటలకు షిరిడీ నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 08:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు రేణిగుంట, గూడూరు, నెల్లూరు,ఒంగోలు,చీరాల,తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్ ల మీదుగా హైదరాబాద్ కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# హెచ్ఎం పై విచారణ చేపట్టిన డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి,



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం పులకుంట అయ్యప్ప నగర్ హెచ్ఎం బషీర్ పై డిప్యూటీ డీఈఓ మల్లారెడ్డి, ఎంఈఓ సోమశేఖర్, ఎస్ ఐ ఈశ్వరయ్య, విచారణ చేపట్టారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కి ధర్నా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎండిఎం ఏజెన్సీ వారితో వేరువేరుగా విచారణ జరిపారు. రాతపూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించారు. నివేదిక తయారు చేసి కలెక్టర్కు పంపి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సాగు నీటి చౌర్యం... పట్టించుకోని అధికారులు



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** కనేకల్ హెచ్ ఎల్ సి సబ్ డివిజన్ పరిధిలోని బొమ్మనహాల్ మండలంలోని పలు గ్రామాలలో హెచ్.ఎల్.సి కాల్వకు పైపులు వేసుకొని నీటి చౌర్యం కొనసాగుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. మండలంలోని దర్గా హొన్నూరు, వన్నల్లి, బొమ్మనహాళ్, ఉతకల్లు, ఉద్యహాల్, తదితర గ్రామాలకు చెందిన రైతులు కాలువకు పైపులైన్ వేసుకొని ఆయిల్ మోటర్ లతో సాగునీరు చౌర్యం కు పాల్పడుతున్నారు. దీంతో చివర ఆయికట్టకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. హెచ్ ఎల్ సి కాలువ వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో నీటి చౌర్యం యధా విధంగా కొనసాగుతున్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీటి చౌర్యం మనకు పాల్పడుతున్న రైతులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతుల్లో..

# నకిలీ గాళ్ళకు పెద్దపీట!

▸▸ మొదటి పేజీ తరువాయి

**ఉదాహరణకు :** డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతులతో నకిలీగాళ్లకు పెద్దపీట వారి విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాలు పక్కా నకిలీవి అని తెలిసినప్పటికీ కూడా జిల్లా కలెక్టర్ సీనియర్ అసిస్టెంట్ షేక్షావలికి కనేకల్లు, అక్బర్ వలీ కి సింగనమల మండలాల్లో డిప్యూటీ ఎంపీడీవోలుగా స్థానం కల్పించడం పై జిల్లా అంతటా బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎంత అవినీతి చేసినా, ఎంత అక్రమాలకు పాల్పడిన, ఎంత విచ్చలవిడిగా ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టినా తమను ఎవరు ఏమి చేయలేరని, అవినీతి నిరోధక శాఖ అధికారులు గాఢ నిద్రలో ఉన్నారని యదేచ్ఛగా ఎక్కడపడితే అక్కడ వ్యాఖ్యానించడం చూస్తుంటే సమాజం, ప్రభుత్వ శాఖల్లోని పనితీరుపై మాయని మచ్చ పడుతోంది. సాక్షాత్తు పిజిఆర్ఎస్ లో నేరుగా జిల్లా కలెక్టర్ కు జడ్పీ ఉద్యోగుల అవినీతికి సంబంధించిన ఆధారాలతో పాటు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారికి డిప్యూటీ ఎంపిడివోలుగా మండలాలు కేటాయించడం పట్ల అదే శాఖలో తీవ్ర దుమారం రేగుతోంది. ఏది ఏమైనా మంచికి, నిజాయితీ మారుపేరైన ఓ ఆనంద్ జిల్లా కలెక్టర్. కలెక్టర్ కార్యాలయంలోని సిసి లపై మొత్తం ఆధారపడకుండా స్వతహాగా ఆలోచిస్తే ఇలాంటి ఎందరో అవినీతి అక్రమార్కులు సమాజానికి ప్రభుత్వానికి చేస్తున్న చేటు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని నిజాయితీ ఉద్యోగులు స్వచ్ఛందంగా కోరుతున్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం..
# ఊడిన స్కూల్ బస్ టైర్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మగానిపల్లి వద్ద సోమవారం శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ బస్సు టైర్ ఊడి, డ్రైవర్ నిర్లక్ష్యంతో 500 మీటర్ల ప్రయాణించింది. ఈ ఘటన జరిగినప్పుడు ఈ స్కూల్ బస్సులో 40 మంది విద్యార్థులు ఉన్నారు. స్కూల్ బస్ టైరు ఊడినట్టు ఎదురుగా వస్తున్న వాహనదారులు డ్రైవర్ కు తెలియజేశారు. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్కూల్ యాజమాన్యం,విద్యార్థి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## సంగమేశ్ సర్కిల్‌లో ట్రాఫిక్ తనిఖీలు

**డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దు ఎస్ఐ లక్ష్మీనారాయణ హెచ్చరిక!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ క్రమశిక్షణకు ప్రాధాన్యం పెంచుతూ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సంగమేశ్ సర్కిల్ వద్ద ఎస్ఐ శ్రీ లక్ష్మీనారాయణ గారి పర్యవేక్షణలో విస్తృతంగా ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన పలువురికి జరిమానాలు విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన యువత, విద్యార్థులను ప్రత్యేకంగా పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు, రోడ్లపై అజాగ్రత్తగా వాహనం నడిపితే ప్రమాదాలు తప్పవని అవగాహన కల్పించారు. వేగంగా వెళుతూ ప్రాణాలను ప్రమాదంలోకి తొక్కకూడదని హెచ్చరించిన ఎస్ఐ లక్ష్మీనారాయణ, "ట్రాఫిక్ నిబంధనలు మీ రక్షణ కోసం వాటిని పాటించండి. ప్రాణాలు ఒకటే ,జాగ్రత్తగా డ్రైవ్ చేయండి" అని విద్యార్థులకు సూచించారు. అనవసర వేగం, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా రహదారిపైకి రావడం పూర్తిగా తప్పు అని స్పష్టం చేసిన ఆయన, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అనాథ పిల్లలకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్.. ఓ. ఆనంద్..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లోని



రెవెన్యూ భవనంలో "ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ " ద్వారా అనాథ పిల్లలకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, చిల్డ్రన్ హెూం సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా, అకౌంటెంట్ ఫాతిమా, డీసీపీఓ మంజునాథ్ పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ గ్రీవెన్స్‌కు 7 అర్జీలు



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్: అనంతపురం నగరపాలక సంస్థ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్కు 7 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఉప కమిషనర్ డాక్టర్ పావని ఎస్ ఈ రాజశేఖర్ తెలిపారు.

## భారత సైన్యంలో దుర్గం యువత

**అభినందించిన మాజీ ఎమ్మెల్యే కాపు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: భారత దేశరక్షణకై తమ వంతు సేవలు అందించడం కోసం రాయదుర్గం పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు భారత సైన్యం కు ఎంపిక కావడంతో భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సోమవారం వారిని అభినందించారు. పట్టణంలోని వినాయక కూడలిలో భారత సైన్యానికి ఎంపికైన అనిల్ సింగ్ కుమారుడు మహేష్ , వి.లోకేష్ కుమారుడు సందీప్, కసందుల వెంకటేష్ కుమారుడు ఫణికుమార్ లను ఆయన శాలువాలు కప్పి అభినందించి ,స్వీట్లు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సేవ చేసే భాగ్యం అందరికీ దొరకదని, సైన్యంలో చేరేందుకు చూపిన ధైర్యం , వారిలో ఇమిడి ఉన్న దేశభక్తి రాయదుర్గం వాసులకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భాజపా నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## దీపిక'మ్మకు జోహారు

▸▸ మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు, ప్రజలతో సోమవారం ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానం వరకు భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ , సినీ హీరో సాయికుమార్ , జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,, బ్లైండ్ క్రికెట్ సమ్మతి స్వచ్ఛంద సంస్థ కోచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కెప్టెన్ దీపికను అదేవిధంగా ఆమె తల్లిదండ్రులకు అధికారులు, నాయకులు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసి, ఆంధ్ర ప్రదేశ్ లోని నలుమూలన ఉన్న మడకశిర నియోజకవర్గం లోని అమరాపురం మండలంలోని తంబాలహట్టి గ్రామాన్ని తన ఆటతో ప్రపంచానికి పరిచయం చేసిన కుమారి దీపిక ను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మీరు కూడా ఒక్కొక్క దీపిక లాగా మడకశిర ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు.

ఈ సందర్భంగా మడకశిరను ప్రపంచస్థాయిలో నిలబెట్టిన దీపిక కు పుట్టపర్తి జిల్లా కేంద్రంలో 10సెంట్ల ఇంటి స్థలం, మంత్రి సవితమ్మ తన నెల జీతం రెండు లక్షల16 వేల చెక్కును ఈ సందర్భంగా కెప్టెన్ దిపికకు మంత్రి సవితమ్మ అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తన సొం త నిధులు 2 లక్షలు, మడకశిర యాదవ సంఘం తరుపున 2 లక్షల రూపాయలు, ఐదు మండల సింగల్ విండో అధ్యక్షుల తరుపున లక్ష రూపాయలు, కార్పొరేషన్ చైర్మన్ 50 వేలు జడ్పిటిసి 10 వేల రూపాయలను బహుమతులుగా కెప్టెన్ దీపిక కు బహుమతులుగా వారు అందజేశారు.

ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొ రేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు, సింగల్ విండో అధ్యక్షులు, అన్ని మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, కూటమి నాయకులు, క్రీడ అభిమానులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేతకాని మాటలు మానుకోవాలి

**- తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేతకాని మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతనుపలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల్ని కలిశారు. తమ వ్యక్తిగత, గ్రామాల్లోని సమస్యలను చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరని ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ కూడా కలిశారు. చదువు, ఇల్లు, విద్యుత్, స్థల వివాదాలు, దేవాలయాలు, చర్చిల నిర్మాణాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిలో చాలా వాటికి అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. కక్కలపల్లి కాలనీలో యానిమేటర్ దాదాపుగా 29 లక్షలు కాజేశారని కొందరు ఫిర్యాదు చేశారు. సదరు యానిమేటర్ వైసీపీ ప్రభుత్వం నుంచి కొనసాగుతూ ఉన్నారని.. ఇలా డబ్బు కాజేశారని అడిగితే దురుసుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెన్యూ కంపెనీ సిబ్బందితో సమావేశం నిర్వహించి.. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఇటీవల తోపు చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. సొంత మండలంలో రెండు సబ్ స్టేషన్లు పూర్తి చేసే అవకాశం ఉన్నా.. పని చేయకుండా పక్క మండలాల్లో నేనే సబ్ స్టేషన్లు నిర్మించానని చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. సొంత గ్రామంలో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా..ఇప్పుడు మేము సబ్ స్టేషన్ పూర్తి చేస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. వాస్తవంగా ఈవిషయంలో తోపుదుర్తి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. మరోవైపు రామగిరి ఎంపీపీ ఎన్నిక విషయంలో తోపు వ్యవహరిస్తున్న తీరు మీద ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. 9మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ ఎన్నిక కోసం ఎంపీడీఓ కార్యాలయానికి కూడా రాలేకపోతున్నావని అన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు ఎన్నిక వాయిదా పడిందన్నారు. పైగా తామేదో దౌర్జన్యం చేస్తున్నట్టు విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. ఎంపీపీ లేకపోవడం వలన మండలంలో చేపట్టాల్సిన పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తాము దౌర్జన్యం చేయాలనుకుంటే నీకు ఆపే శక్తి లేదన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఏదైనా జరగాలని మేము భావిస్తున్నామన్నారు. ఇప్పటకైనా చేతకాని మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే సురేంద్రబాబు

**అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించం**

**ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండాలి**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ప్రతి సమస్యను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు పని చేస్తున్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకపోగా, సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను పరిష్కరించామన్నారు. నార్త్ ఉన్నత పాఠశాల సమీపంలో కాలనీకి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారన్నారు. బలిజ కళ్యాణమట్టం వెనుక విద్యుత్ లైన్ లేక, మహిళలు రాత్రి సమయంలో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇదే విషయం సంబంధిత విద్యుత్తు అధికారులకు వెంటనే విద్యుత్ వైర్లను లాగి, ఒక ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ

**ఏవో పృథ్వీ సాగర్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో రబీ సీజన్ లో పంట సాగు చేసుకునే రైతులకు సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తామని ఏవో పృథ్వీ సాగర్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ బెలుగుప్ప మండలానికి 300 క్వింటాళ్లు వేరుశెనగ విత్తనాలు కేటాయించారని, వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు తమ గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గరకు వెళ్లి వేలిముద్రలను నమోదు చేసుకుని, డబ్బులు చెల్లించిన వెంటనే వేరుశనగ పంపిణీ చేస్తామన్నారు, వేరుశనగ కె6 క్వింటాల్ పూర్తి ధర రూ.9, 200లు, అందులో సబ్సిడీ (40శాతం) రూ.3680లు పోతే రైతులు తమ వాటా రూ.5520లు చెల్లించవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విత్తన పంపిణీ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, ఈశ్వరప్ప, నాగరాజు, వివిధ రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచుకుండా బియాండ్ ఎస్ఎల్ఏలను పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు మానిటర్ చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# జాతీయ కవి సమ్మేళనం విజయవంతం

**- 100 మంది కళాకారులకు తెలుగు సేవా రత్న పురస్కారం.**
**- సకల కళా ప్రపూర్ణ పురస్కారం అందుకున్న డా. యు.వి రత్నం, డా.ధనాశి ఉషారాణి**





**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణం లోని చిన్మయ పాఠశాలలో ఆదివారం తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ అధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్ డా. యు. వి రత్న%శీ% జాతీయ అధ్యక్షురాలు డా. ధనాశి ఉషారాణి నిర్వహణలో తెలుగు భాష మీద జాతీయ కవి సమ్మేళనము అలనాటి మేటి పాటలతో సినీ సంగీత విభావరి జానపద సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది.జరిగిన కవి సమాజం సంగీత విభావరి కార్యక్రమంలో అనేక ప్రాంతాల నుంచి వచ్చిన కవులు, కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్య అతిధులుగా హిందూపురం ఎమ్మెల్యే పీ ఏ వీరయ్య, మున్సిపల్ చైర్మెన్ డి.ఇ. రమేష్ ,మండల విద్యా శాఖ అధికారి ఎ. హెచ్.గంగప్ప, పాంచజన్య శ్రీనివాస్, అబ్రహామ్, ముస్తఫా, శేఖర్ అకాడమీ చంద్ర శేఖర్,వడ్డీ సుధాకర్ ,కుంచె శ్రీ విద్యా సంస్థల పెద్దలు, కవులు కళాకారులు 100 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు యు.వి రత్నం మేనేజింగ్ డైరెక్టర్ డా . ధనాశి ఉషారాణి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీఏ వీరయ్య జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. కవితలు, పాటలు, భరతనాట్యం, శివతాండవం వంటి కళారూపాలతో కార్యక్రమం సాగగా, వీరయ్య మాట్లాడుతూ రాగాలతో రోగాలు నయం అవుతాయి అన్నారు. ఎంఈఓ గంగప్ప, ఇతర విద్యావేత్తలు, కళాభిమానులు అభినందనలు తెలుపుతూ ఇటువంటి కార్యాక్రమాలు తరచూ జరగాలని సూచించారు.కవి సమ్మేళనంలో కవులు పిల్లులు పాల్గొని కవితాగానం చేసి విజయవంతం చేశారు. అందరినీ తెలుగు సేవా రత్న పురస్కారంతో సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు కుమార్తె వైష్ణవి చేసిన నృత్య ప్రదక్షిణ ప్రత్యేకంగా ఆకట్టుకుంది.మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ , ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు సహకారం అందించాయి. ఈ కార్యక్రమంలో కవులు నాగిరెడ్డి, ఆది, కుంచె రఘు రామయ్య,మనోహర్ ,లక్ష్మీనారాయణ ,మల్లేష్ పద్మావతి , తదితరులు పాల్గొన్నారు.

## యర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఈవో అరెస్టు

**-వెండి ఆభరణాలు, పట్టు చీరలు స్వాధీనం**
**- కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి**



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని యర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఈవో మురళీకృష్ణ ఆదివారం అమ్మవారిని వెండి ఆభరణాలు, పట్టు చీరలు తరలిస్తుండగా తమకందిన సమాచారం మేరకు ఆయనను అదుపు లోకి తీసుకోవడం జరిగిందని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు. సోమవారం కదిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. యర్రదొడ్డి ఈవో మురళీకృష్ణ ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా అమ్మవారి, ఆభరణాలు పట్టు చీరలు తీసుకెళ్తున్నారని, వారి అనుమతులు ఉంటేనే తీసుకెళ్లాలని డీఎస్పీ పేర్కొన్నారు. దీంతో ఈవోను అదుపులోకి తీసుకొని ఈవో నుండి భక్తులు సమర్పించిన 5.730 గ్రాముల వెండి, 1.98 గ్రాముల బంగారం, పట్టు చీరలు స్వాధీనం చేసుకొని ఈ ఓ మురళీకృష్ణను అరెస్టు చేసినట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులో పూర్తి స్థాయి దర్యాప్తు చేపడుతున్నామని, ఇందులో ఎవరెవరు ఉన్నారో త్వరలోనే వెల్లడిస్తామని డిఎస్పి పేర్కొన్నారు. అనంతరం ముద్దాయి ఈవోను కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో కదిరి అప్ గ్రేడ్ సి ఐ నిరంజన్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధిలో నోట్ కెమెరా ఫోటోలు పెట్టలేదు

**కొన్ని పనులకు పాస్ ఆర్డర్ వేసినట్లు పిఓ సంతకాలు లేవు, జేఈ చెక్ మెజర్మెంట్ కూడా చేయలేదు**



**అగళి మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో క్షేత్రస్థాయిలో వర్క్ బిఫోర్ గాని వర్క్ ఆఫ్టర్ గాని నోట్ కెమెరా లో ఫోటోలు పెట్టలేదు, కొన్ని పనులకు ఎం బుక్ లో పాస్ ఆర్డర్ వేయినప్పుడు పిఓ సంతకాలు లేవని జేఈ చెక్కు మేజర్మెంట్ కూడా చేయలేదని, కొలతల్లో తేడా ఉండడంతో కొన్ని పనులకు అదనంగా బిల్లులు పెట్టారని సామాజిక తనిఖీ బృందం గ్రామ సభలో చదివి వినిపించారు. సోమవారం ఇరిగేపల్లి లో సామాజిక తనిఖీపై సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. డిఆర్పి రాజేష్ చదువుతూ రామచంద్రప్పకు చెందిన జాస్మిన్ మొక్కల్లో 300 గుంతలకు 9300 రూపాయలు డ్రా చేశారని అయితే గుంతలు లేవని కనకాంబర పూల తోట ఉందన్నారు. ఎర్రప్ప కు చెందిన పొలంలో దానిమ్మ మొక్కలకు 350 గుంతలకు 26,982 డ్రా చేశారని పని కనబడలేదు అన్నారు పొలం దున్నివేశారని నోట్ కెమెరా ఫోటోలు లేవని ఎం బుక్ పాస్ ఆర్డర్లో పిఓ సంతకాలు లేవని జేఈ చెక్ మెజర్మెంట్ చేయలేదన్నారు. బి చిత్తన్న పొలంలో స్వీట్ ఆరెంజ్ కోసం తీసిన 350 గుంతలు లేవని 27,267 రూపాయలు డ్రా చేశారని రాగి పంట వేశారని తెలిపారు. హెచ్. రాజన్న, తిమ్మరాయప్పల పొలాలలో మొక్కలు తక్కువగా ఉన్నాయని నోట్ కెమెరా ఫోటోలు లేవని, యం బుక్ పాస్ ఆర్డర్లో పిఓ సంతకాలు లేవని గుర్తించారు.




## రాష్ట్రస్థాయి కౌశల్ -2025 పోటీలకు అగళి విద్యార్థుల ఎంపిక

**అగళి మేజర్ న్యూస్ :** కౌశల్–2025 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభా అన్వేషణ పోటీలకు అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు సంజన,దీక్షిత్ లు ఎంపికైనట్లు హెచ్ ఎం మస్తాన్ ఖాన్, గైడ్ టీచర్ షబ్బీర్ లు తెలిపారు. ఈ ఇద్దరు విద్యార్థులు గత నెలనవంబర్ 28వ తేదీన ఆన్లైన్లో మొబైల్, ట్యాబ్ లలో జిల్లా వ్యాప్తంగా 719 మంది విద్యార్థులు కౌశల్ లో పాల్గొనగా అగళి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం కొత్త చెరువులో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సంజన ద్వితీయ బహుమతి దీక్షిత్ లు విద్యాశాఖ అధికారి కృష్ణప్ప,డివైఈవో జాన్ రెడ్డప్ప మరియు డీఎస్ఓ ధనుష్ కుమార్ చేతులమీదుగా నగదు, మొమెంటో ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అనంతరం వీరు డిసెంబర్ 27 2025 వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో నేషనల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ తిరుపతి లో నిర్వహించే కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలో వీరు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా అగళి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు తల్లిదండ్రులు అగళి గ్రామ ప్రజలు, తమ గ్రామానికి తమ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన సంజన, దీక్షిత్ లను అభినందించారు.

## నాడు తల్లి.. నేడు తండ్రి మృతి

**తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి విచారంలో మునిగిన అక్షిత, వందన**
**అనాథలైన ఇద్దరు ఆడపిల్లలకు మంత్రి సవితమ్మ ఆపన్నహస్తం**
**ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా..**



**పరిగి మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రం కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త భజంత్రి గోపాల్ (45) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు.. ఎనిమిదేళ్ల క్రితం భార్యను కోల్పోయారు.అనాథలైన ఇద్దరు ఆడబిడ్డలను పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత. పెద్ద కుమార్తె అక్షిత, హిందూపురం సువర్ణ భారతీ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.రెండవ కుమార్తె వందన, పరిగి కెజిబివి పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఏ పరిస్థితిలోనూ ఇద్దరు విద్య మానుకోకుండా బాగా చదువుకోవాలని తెలిపారు.

**కాలేజీ యాజమాన్యం నుంచి భరోసా - విద్య, భవిష్యత్ వైద్యవిద్యకు సహాయం.** అక్షిత చదువుతున్న సువర్ణ భారతీ జూనియర్ కళాశాల యాజమాన్యంతో మంత్రి సవితమ్మ మాట్లాడారు. కాలేజీ ఫీజుల పూర్తిగా తగ్గిస్తామన్నారు., భవిష్యత్తులో అక్షిత వైద్యవిద్య చేసేందుకు అవసరమైన సహాయం అందిస్తామని కళాశాల యాజమాన్యం హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేద్దాం

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్**



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని, ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ సంబం ధిత అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు రూపకల్పన చేసిన "పల్స్ పోలియో గోడపత్రిక"లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లాలో వంద శాతం విజయవంతం చేయాల న్నారు. సున్న నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి శిశువుకూ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయాలని, ఇందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయా లని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై క్రింది విధం గా సూచనలు జారీ చేశారు. 21వ తేదీన బూత్ దినం సంద ర్భంగా పిల్లలందరికీ పోలియో చుక్కలు ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. 22, 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి ఏవైనా పిల్లలు మిస్సయి ఉంటే తప్పనిసరిగా చుక్కలు వేయాలని, హై-రిస్క్ ప్రాంతాలను మొబైల్ బృందాలు తప్పనిసరిగాసందర్శించి అక్కడ ఉన్న అర్హులైన పిల్లలకు చుక్కలు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా పోలియో బూత్‌కు తీసుకువచ్చి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. ఫైరోజా బేగం, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కే. సురేష్ బాబు, డీఆర్డీఏ పీడీ నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి మృతి చెందిన అన్నదమ్ములకు నివాళులర్పించిన తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** బ్రహ్మసముద్రం మండల పరిధిలో పాల వెంకటాపురం గ్రామంలో నీటి సంపులో పడి మరణించిన ఇద్దరు అన్నదమ్ముల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి రంగయ్య మున్సిపాలిటీ పరిధిలో వారి స్వగృహానికి వెళ్లి మృతి చెందినఅన్నదమ్ములు మృతదేహాలకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రాగాడ సానుభూతి తెలుపుతూ, పార్టీ అన్ని విధాల ఆదుకుంటామని తెలిపిన మాజీ ఎంపీ సమన్వయకర్త తలారి రంగయ్య వారి కుటుంబానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి

- మంత్రిసత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో
11న కాంస్య విగ్రహం ఏర్పాటు
- ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రాక
- హాజరవుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర రాష్ట్ర మంత్రులు
- విజయవంతం చేయాలని బిజెపి నేతలు పిలుపు



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహవిష్కరణకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మంత్రి సత్య కుమార్ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. 11వ తేదీన ఉదయం 10:30 గంటలకు ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేయబోయే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంపై ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. హరీష్ బాబు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన ధర్మవరం కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. సిద్ధాంతపరమైన తేడాలున్నా, దేశ ప్రయోజనాల కోసం వాజ్‌పేయి చూపిన దూరదృష్టి, దేశభక్తి యావత్ భారతీయులకు స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు.

1999 నుండి 2004 వరకు దేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన కాలంలో, స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్, జాతీయ రహదారి నెట్‌వర్క్ విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి అపూర్వ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని వారు తెలిపారు. ఈ ప్రతిష్ఠాపన వేడుకకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. వీరితో పటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బీజేపీ విభాగాల ప్రతినిధులు కూడా 10వ తేదీ సాయంత్రం ధర్మవరం చేరుకోనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ధర్మవ రం ప్రజలు స్వచ్ఛందంగా, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని జయ ప్రదం చేయాలని నాయకులు కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి**
**ఇందు అమెరికన్ డాక్టర్ చిందులూరి బాబు ప్రసాద్**



బత్తలపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కోడేగండ్ల గ్రామానికి చెందిన చిందులూరు బాబు ప్రసాద్ ఇండో అమెరికన్ దేశంలో స్థిరపడ్డాడు. అయితే ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము అనే స్ఫూర్తితో తాను పుట్టిన ఊరుని మరువకుండా తనకు చేతనైన సహాయం ఊరులోని పురాతన దేవాలయానికి ఆర్థిక సాయం అందజేసి, తన పుట్టిన ఊరి పైన మక్కువతో సోమవారం తన గ్రామానికి వచ్చి ఓబులాపురం ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు అనంతరం చిన్నారులతో ముచ్చటించారు విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి చదవాలని క్రమశిక్షణతో మెలగాలని డాక్టర్ చిందులూరు బాబు ప్రసాద్ సతీమణి సరస్వతి సూచించారు. ఊరు పట్ల తనకున్న మక్కువను గ్రామ ప్రజలు వారిని కొనియాడారు.

# ఏడో వార్డులో చురుగ్గా వైసిపి కోటి సంతకాల సేకరణ



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి నిరసనగా పట్టణంలోని ఏడవ వార్డులో కోటి సంతకాల సేకరణ అటహాసంగా చేపడుతున్నారు. ఏడో వార్డు వైసిపి ఇన్చార్జ్ గద్దం రంగా, నాయకులు రవీంద్రారెడ్డి, మునేంద్ర, చెన్నారెడ్డి, నారాయణస్వామి, గోపాల్ రెడ్డి, అల్ల బాబు, సోము, నరసింహులు, హరి తదితరుల ఆధ్వర్యంలో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ ఏర్పాటులో భాగంగా పీపీపీ విధానాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు వార్డు ఇన్చార్జ్ గద్దం రంగా పేర్కొన్నారు. కోటి సంతకాల ద్వారా తమ నిరసనను గవర్నర్ వరకు చేరేలా ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొ న్నారు. తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థినులు

- హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, పీఈటి లక్ష్మీనారాయణ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్ఆర్ మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఈనెల ఆరవ ఏడవ తేదీలలో నరసరావుపేటలోని కేశానిపల్లిలో జరిగిన ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం (స్టేట్ సెకండ్), రజత పతకం కైవసం చేసుకోవడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఉమ్మడి జిల్లాల ఫ్లోర్ బాల్ క్రీడల జిల్లా కార్యదర్శి, పాఠశాల పీఈటి లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలలో మంచి ర్యాంకులను సాధిస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలు నరసరావుపేటలోని కేసానిపల్లెలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం పాఠశాల తరపున ఈ ఫ్లోర్ బాల్ పోటీల్లో పదిమంది విద్యార్థినీలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎనిమిదవ తరగతి విద్యార్థి నీలు హేమశ్రీ, అప్ప అంజయ్, రోహిణి, 9వ తరగతి విద్యార్థినీలు కీర్తి, పావని, సహస్ర రెడ్డి, ఈశ్వరి, గౌతమి, పదవ తరగతి విద్యార్థినిలు ఉషశ్రీ, శ్రీదేవి తమ ప్రతిభను ఘనపరిచి మా పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి గుర్తింపుతో పాటు పేరు ప్రతిష్టలు తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇంతటి విజయం సాధించడం పట్ల హెడ్మాస్టరు జ్యోతిలక్ష్మి, పీఈటి లక్ష్మీనారాయణ, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు, పాఠశాల కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇకపై సెలవుల్లో కూడా మధ్యాహ్న భోజనం అమలు

- మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఒక మంచి శుభవార్త తెలిపిందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మార్చి నెల వరకు సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం అమలు పరుస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ - 1 రాజేశ్వరి దేవి, ఎం ఈ ఓ - 2 గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెలవు రోజుల్లో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు రోజు వారీ మెనూ ప్రకారం మిడ్ డే మీల్స్ అందించాలని ఆయా పాఠశాల హెడ్మాస్టర్ లనుజిల్లా డీఈవో కిష్టప్ప ఆదేశాల మేరకు ఆదేశించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ప్రతి నెలా రెండవ శనివారం, ఆదివారం ప్రత్యేక క్లాసులకు హాజరు కావాలన్నారు. పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో అధికారులు సీఎం చంద్రబాబు నాయుడికి నివేదించిన సందర్భంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు. నివేదించారు. కాగా ప్రభుత్వ నిర్ణయంపై డీఈవో, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.

# శారదా నగర్ విషాదం

**వరకట్న వేధింపుల బారిన పడిన తల్లి,బిడ్డ,,డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ రిమాండ్‌కి!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం నగరం శారదా నగర్‌లో కొన్ని రోజుల క్రితం చోటుచేసుకున్న తల్లి,కొడుకు మృతి కేసు జిల్లా ప్రజలను కుదిపేసింది. రామగిరి మండలంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న రవికుమార్ భార్య మరియు చిన్నారి మృతిచెందిన ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపి, చివరకు రవికుమార్‌ను రిమాండ్‌కు తరలించారు.

**కుటుంబంలో నరకయాతన!!**

రవికుమార్ గత రెండు సంవత్సరాలుగా భార్యను వరకట్న పేరుతో వేధిస్తున్నట్లు దర్యాప్తులో స్పష్టమైంది. భారీ మొత్తంలో కట్నకానుకలు, బంగారం, నగదు అడిగినట్లు పోలీసులు గుర్తించారు. రోజువారీగా శారీరక,మానసిక వేధింపులు కొనసాగినట్లు బాధితురాలి తల్లిదండ్రులు కన్నీటి మదిలో తెలిపారు.

**విషాదాంతానికి దారితీసిన వేధింపులు**

ఒక రోజు రవికుమార్ విధి ముగించుకొని ఇంటికి చేరుకునే సమయానికి, అతని భార్య ఆత్మహత్యాయత్నానికి దిగిందని, ఆ సమయంలో తన బిడ్డను గొంతు కోసి చంపిన తర్వాత తాను కూడా ప్రాణం తీసుకుంది అని పోలీసులు ప్రారంభ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డీఎస్పీ శ్రీనివాసులు సాక్ష్యాలు, ఫోరెన్సిక్ నివేదికలు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించారు.

**రవికుమార్‌పై, అతడి తల్లి తండ్రి పై.క్రిమినల్ కేసు నమోదు, రిమాండ్!!**

భార్యను నిరంతరం వేధించడం, అక్రమ డిమాండ్లు చేయడం, కుటుంబంలో శాంతిని చెడగొట్టడం వంటి చర్యల కారణంగా ఆమె తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తేల్చారు.దీనిపై సంబంధిత సెక్షన్లతో కేసులు నమోదు చేసి, నిన్న రవికుమార్‌ను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.తల్లిదండ్రుల గర్భశోకం,ఆగని కన్నీరు,మన అమ్మాయి ఎన్నో కలలతో పెళ్లి అయిన, బంగారు బిడ్డతో కలసి ఇలాంటి దుస్థితి ఎదురవుతుందని ఊహించలేదని, చనిపోయిన యువతి తల్లిదండ్రులు హృదయవిదారకంగా కన్నీరు పెట్టుకున్నారు. కూతురు, మనవడు కోల్పోయిన నాటి నుంచి వారింట్లో నవ్వు కనిపించలేదని, "మాకు ఈ శిక్ష ఎందుకు?" అని విలపిస్తున్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎమ్ఎల్టి విభాగం కోసం విరాళం



- దాసరి హరికృష్ణ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం శాంతి సిల్క్స్ యాజమాని దాసరి హరికృష్ణ ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎమ్. ఎల్. టి. విభాగం కోసం తన వంతు సాయంగా రూ.15వేలు ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణికి అందజేశారు. దాత మాట్లాడుతూ ల్యాబ్ పరికరాలు కోసం ఈ విరాళం అందజేశామన్నారు. తదుపరి ప్రిన్సిపాల్, అధ్యాపకులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, మల్లికార్జున, సునీత, కళాశాల కమిటీ బండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన కమిటీ సభ్యులు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-పట్టణం లో ఈ నెల 13 న నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని ఆహ్వానించిన హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు.. ఉదయం 9.00 గంటలకు పద్మావతి గోవిందరాజుల కల్యాణమంటపంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనానికి రావాలని సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వగృహానికి వెళ్లి ఆహ్వానించిన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు అందరు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయం కల్పించండి



**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం జమ్మలబండ పంచాయతీ కదుపులయ్యపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చెత్త నిండిన బాత్రూంలు ప్రాథమిక పాఠశాల పరిసరాల ప్రాంతంలో కంపచెట్లు విచ్చలవిడిగా పిచ్చి మొక్కలు చెట్లు ఉన్నాయి విద్యార్థులు బయటికి రావాలంటే భయం ఎందుకనగా పరిసరాల ప్రాంతంలో విషసర్పాలు సంచరించడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదుల మేరకు తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులు రతన,విద్యార్థులు తల్లిదండ్రులు మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా కోరుతున్నారు.

## రూ.1.20 కోట్ల నగదును పట్టుకున్న పెనుకొండ పోలీసులు

### - సూరత్ నుంచి బెంగళూరుకు తరలిస్తున్న డబ్బు ?

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సూరత్ నుంచి బెంగళూరుకు ఇన్నోవా కారులో తరలిస్తున్న రూ. 1.20 వెంబడించి పెనుకొండ పోలీసులు సోమవారం పట్టుకోవడం జరిగింది. KA 19ML 8534 నంబర్ కారులో రూ. 4.20 కోట్లు తరలిస్తున్న ఇద్దరు వ్యాపారులు.. ఇద్దరు వ్యాపారులు మూడు కోట్లు ఎత్తుకెళ్లారని, కారు ఆర సీటు కింద రూ. 1.20 కోట్లు వదిలి వెళ్లడం జరిగిందన్నారు. ఈ డబ్బు హవాలా డబ్బు నా? బ్లాక్ మనీ నా? అని పోలీసులు విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

### - ఎంపీడీవో



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావాలని ఎంపీడీవో పార్థసారథి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి ఉద్యోగులు హాజరైనప్పుడు గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కడ సమస్యలు అక్కడే పరిష్కరించగలుగుతారని, మీరు సమస్య పరిష్కరించినప్పుడు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉంటారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. సమయపాలన పాటించినప్పుడు సచివాలయానికి వచ్చే ప్రజలు వివిధ అంశాలపై పరిష్కరించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ దేవదర్శన్ రెడ్డి, ఈవోఆర్డీ మాధవరెడ్డి, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే బాలకృష్ణ వసుంధర దేవి వివాహ వార్షికోత్సవం సందర్భంగా

## అయ్యప్ప మాల స్వాములకు అన్న ప్రసాద వితరణ



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వసుంధర దేవి పెళ్లిరోజు సందర్భంగా హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ డి రమేష్ కుమార్ అమర్నాథ్ ఆధ్వర్యంలో స్థానిక బెంగళూరు రోడ్లో ఉన్న అన్నదాన భవన్ నందు అయ్యప్ప స్వామి భక్తాదులందరికి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన పూజలు మాట్లాడుతూ హిందూపురం ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వసుంధర దేవి దంపతులు భగవంతుని కరుణా కృపా కటాక్ష వీక్షణాలతో ప్రజల ఆశీస్సులతో బాగుండాలని ఆ భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని కోరారు . అనంతరం అయ్యప్ప మాల భక్తులందరికీ (బిక్షా) అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, బాలాజీ, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మండల అధ్యక్షులు రాము,ఐ టీ డీ పీ పార్లమెంట్ అధ్యక్షులు రామాంజనేయులు , తెలుగుదేశం పార్టీ నాయకులు అమర్నాథ్ ,నెట్టప్ప, యువత నాయకులు సురేష్ నాయక్, యుగంధర్,ప్రవీణ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహితంగా జిల్లాను తీర్చిదిద్దుదాం

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** బాల్య వివాహ రహితంగా శ్రీ సత్యసాయి జిల్లాను తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో బాల్య వివాహ ముక్త భారత్ %- 100 రోజుల కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో.. మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ రూపొందించిన "బాల్య వివాహం ఆపుదాం- దేవుని కృపను పొందుదాం"అనే నినాదంతో తయారుచేసిన బాల్య వివాహాల వ్యతిరేక గోడపత్రికను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. శ్రీ సత్యసాయి జిల్లాను పూర్తిగా బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి, స్వచ్ఛంద సంస్థ, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలనీ, బాల్య వివాహం ఒక తీవ్ర సామాజిక సమస్య అని, ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహం జరిగే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినా, తెలిసినా 1098 కు ఫిర్యాదు చేయవచ్చుననీ, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో విస్తృతమైన అవగాహన తీసుకురావాలని, ఆర్టీసీ బస్సులపై కూడా బాల్య వివాహాల వ్యతిరేక పోస్టర్లు అతికించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా అధికారులు అందరూ కలిసి బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.

## ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ యువ రైతు మృతి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** అప్పులబాధ తాళలేక మండల పరిధిలోని భోగినేపల్లి గ్రామానికి చెందిన చిట్రా ప్రభాకర్ (36) గత ఐదు రోజుల క్రితం అప్పుల బాధ తాళలేక వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు భోగినేపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్కు గత 11 సంవత్సరాల క్రితం మండలంలోని గంగలకుంట గ్రామానికి చెందిన లక్ష్మీ తో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఒక కుమారుడు కూతురు ఉన్నారని మృతుడు ప్రభాకర్ కు 5 ఎకరాల భూమి ఉన్నదని అందులోనే వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని గత కొన్ని సంవత్సరాలుగా పంటల పెట్టుబడికి అప్పులు చేశాడని పంటలు సరిగా పండక ప్రతి సంవత్సరం పెట్టుబడికి అప్పులు చేస్తూ వచ్చాడు. అప్పుల వాళ్ళ ఒత్తిడి ఎక్కువ కావడంతో తనలో తానే మదన పడుతూ ఉండేవాడని ఇదే క్రమంలో ప్రభాకర్ తన వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ పెద్ద కోల్పోవడంతో భార్య లక్ష్మి ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు

## టీడీపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం యర్రవంకపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అన్నం లక్ష్మీనారాయణ కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రికి వెళ్లి వైద్యసేవలు నిర్వహించుకుని, ఇంటి వద్ద ఉంటున్న విషయాన్ని తెలుసుకొని మాజీ మంత్రి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.అనంతరం వెళ్ళమద్ది, రెడ్డిపల్లి, నల్లమాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటించి కష్టాల్లో ఇబ్బందుల్లో ఉన్నపలు టీడీపీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబాలకు ఆత్మస్థైర్యం నింపుతూ ధైర్యాన్నిఇచ్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపా టు ఎర్రవంకపల్లి , నల్లమాడ మండలానికి చెందిన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మానవ హక్కులే

# మహిళల హక్కులు




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడిటోరియం నందు సోమవారం ఐద్వా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవ హక్కులే మహిళల హక్కులు అను అంశంపై ఐద్వా మహిళా సంఘం మండల నాయకులు గౌతమి అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. సమావేశంలో స్కూల్ హెడ్ మాస్టర్ రామాంజినేయులు తో కలిసి జ్యోతిభాపూలే , గురజాడ అప్పారావు , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులు అర్పిం చారు. సదస్సు లో ఆహ్వానితులుగా శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్ , అంగన్వాడీ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి , స్పెషల్ ఎడ్యుకేటర్ దిలీప్ కుమార్, జ్యోతిభా పూలే యొక్క సంఘ సేవలు గురించి ప్రస్తావించారు. లింగ వివక్ష, చదువు అవసరం గురించి ప్రస్తావించారు. ఫిజికల్ డైరెక్టర్ అలివేలమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం దిల్షాద్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మహిళలు అభివృద్ధి, సమాన హక్కులు కలిగినప్పుడే మానవాళి అభివృద్ధికి సాధ్యమని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మద్యం , అశ్లీల చిత్రాలు విచ్చలవిడితో తన ,మన అనే బేధం లేకుండా హత్యలు , అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వీటి పట్ల జాగ్రత్త వహించి మంచి నడవడిక కలిగి ఉండాలని తెలియజేశారు. అనేక స్పోర్ట్స్ లలో దేశం పేరు నిలబెట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రజియా, భారతి , మల్లీశ్వరి , అశ్విని , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట లక్ష్మమ్మ , పాలసముద్రం ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ అంజనాదేవి , కమిటీ నాయకులు లక్ష్మీ నరసమ్మ , ఐద్వా సోమందేపల్లి మండల నాయకులు హనుమక్క, ప్రభావతి తో పాటు 260 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



సూర్య ఎఫెక్ట్

## మురుగును తొలగింపు చేసిన ఎంపీడీవో

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని మేకలచెరువు గ్రామంలో మురుగు పెరిగిపోయిన కారణంగా అక్కడే ఉన్న తాగునీటి కొళాయి లోకి మురుగునీరు వెళుతున్నడంతో గ్రామ వాసులు అనారోగ్యం పడిన పడుతున్నారు. ఈ విషయాన్ని నేటి దినపత్రిక సూర్య కథనాన్ని ప్రశ్నించడం జరిగింది. స్పందించిన ఎంపీడీవో పార్థసారథి సోమవారం వైద్య సిబ్బందితో అక్కడికి చేరుకొని కార్మికుల ద్వారా పరుగు నీటి విలువ లేకుండా తొలగింపు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామస్తులు నేటి దినపత్రిక సూర్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న హెూర్డింగ్‌లు



**ప్రమాదాల అంచున సామాన్యుల జీవితాలు**
**పట్టించుకోని అధికార యంత్రాంగం**
**కనీసం అనుమతి లేకుండా భారీ హెూర్డింగ్ నిర్వహణ**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,** నగరంలోని అనేక ప్రాంతాలలో జన్మదిన శుభాకాంక్షలు పదవీ విరమణ ప్రత్యేక దినాలకు సంబంధించి అనధికారిక హెూర్డింగులు దర్శనమిస్తున్నాయి. సోమవారం ఉదయం నగర పరిధిలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసిన హెూర్డింగ్ ప్రమాదవశాత్తు కింద పడి ఇద్దరు వృద్ధులకు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బుక్కరాయసముద్రం మండలంలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిద్దరిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా గాలికి ఊగిపడిన హెూల్డింగ్ కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. కనీసం ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున వీటిని ఏర్పాటు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిలో భాగంగా పలు ప్రాంతాలలో ప్రమాదాల నిలయంగా మారుతున్నాయని దీనితో కొన్ని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలపొందని వాపోతున్నారు. ఆయా ప్రాంతాలలో ప్రత్యేక దినాలలో కూడా నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్స్ వ్యాపార సముదాయాల వద్ద కూడా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వాటిని ఏర్పాటు





చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో సంబంధిత మున్సిపల్ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అదేవిధంగా నగరంలో ని ప్రధాన కూడళ్లలో కూడా ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు చెందినవారు ఇష్టానుసారంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి సాధారణమైన ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. వీటికి సంబంధించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి నగరవాసులకు నెలకొందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# కసాపురానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్** :కసాపురానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ ఈవో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ అనంతపురం జిల్లా అధికారిక పర్యటన సందర్భంగా గుత్తి మండలంలో గల బాట సుంకలమ్మ దేవాలయానికి సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహణధికారి మేడేపల్లి విజయరాజు, దేవస్థానం ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, వేదపండితులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇతర సిబ్బంది మర్యాద పూర్వకముగా చీఫ్ సెక్రటరీని కలిశారు. అనంతరం దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న వివిధ అభివృద్ధి, నిర్మాణపు పనులను గురించి వివరించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ వారు దేవస్థానం నందు భక్తులకు కనీస వసతులు అయిన త్రాగునీరు, టాయిలెట్స్, వసతిగదులు , అన్నదానం , పారిశుధ్యం ఏర్పాట్లు భక్తుల సంతృప్తి దిశగా చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగాను ఆదేశించారు. కాష్ లెస్ ట్రాన్సక్షన్ నిమిత్తం ఆన్లైన్ సేవలు, పూజలు, వాట్సాప్ గవర్నన్స్ ను ఉపయోగించే విధముగా చర్యలు తీసుకువలసినదిగా కార్యనిర్వాహణధికారికి తెలియజేశారు.

## అంధుల టీ 20 క్రికెట్ కెప్టెన్ దీపికకు రూ.50 వేలు ప్రోత్సాహకం



**అమరాపురం మేజర్ న్యూస్:** మడకశిర పట్టణంలో ప్రపంచ అందుల టీ 20 కెప్టెన్ దీపికకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసన మండలి సభ్యులు ముండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయం తెలిసింది ఈ సందర్భంగా అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల తరఫున మరియు మండల ప్రజల తరఫున దీపికకు ప్రోత్సాహ నిధి అంటూ 50వేల రూపాయలను తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. అనంతరం దీపికకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మరి మండలంలోని తోటి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- 18 నెలల కాలంలో 2.50కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగింది**
**- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 42 మందికి రూ. 31,05,742 చెక్కులను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లా నందు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఏ ముఖ్యమంత్రి కూడా సహాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ 18 నెలల కాలంలో కదిరి నియోజకవర్గం లో రూ. 2.50 కోట్లు ఆర్థిక సాయం మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, పిపిపి విధానం ద్వారా మెడికల్ కళాశాల సీటు 110 వస్తాయని, జగన్మోహన్ రెడ్డి మాట్లాడినట్లు చూస్తే 100 సీట్లే వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా 10 సీట్లు అదనంగా వస్తాయని పేర్కొ న్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలరక్షణ కోసం సైన్యం చేస్తున్న సేవ అమోఘం..

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - దేశ సార్వభౌమత్వం, భద్రత, ప్రజల ప్రాణాలు%-%సంపదల రక్షణ కోసం సైన్యం చేస్తున్న సేవలు అమోఘం అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు.
సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాయుధ దళాల పతాక నిధికి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విరాళాన్ని హుండిలో వేసి సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.
దేశ సైనికుల అసాధారణ సేవా భావం, దేశ రక్షణ కోసం చేస్తున్న అహర్నిశ కృషిని కొనియాడారు. “సైనికుల త్యాగానికి మనమందరం రుణపడి ఉండాలని,సైనికుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి పౌరుడి కర్తవ్యమే”అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, సేవా సంస్థలు కూడా విరాళాలు అందించి సైనికుల సంక్షేమానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జేసి మౌర్య భరద్వాజ్ లకు పుష్పగుచ్ఛం అందించి, కలెక్టర్ చొక్కా జేబుపై గౌరవ సూచకంగా ఆర్మీ సాయిధ దళాల పతాక నిధి స్టికర్ ను అతికించి, విరాళాన్ని అందించినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కలెక్టర్ కు వివరించగా, అందరి సహకారంతో ఈ సంవత్సరం వీలయినంత అధిక మొత్తంలో సాయుధ దళాల పతాక నిధి విరాళాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జగరాజుపల్లి ఏపీ మోడల్ స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది గిరీష్, అనిల్ పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో బిల్లుల పత్రాలు దగ్ధం



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** విత్తనము ముసాయిదా బిల్లులను వేంటనే ఉపసంహరిచాలని రైతుసంఘము అద్వర్యములో పెద్దవడుగూరు మండల కేంద్రములోని గాంధీ విగ్రహము దగ్గర బిల్లుల ప్రతులను దగ్ధముచేయడముజరిగింది ఈ సందర్బంగా రైతుసంఘము సీనీయర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి రైతుసంఘము జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ,విత్తనము ముసాయిదా చట్టము వలన రైతులు పూర్తీగా నష్టపోతున్నారు ఎందుకనగా నకిలీవిత్తనాలవలన,ప్రతిసంవత్సరము నష్టపోవడము జరుగుతున్నది ఈ విత్తనము ముసాయిదాబిల్లు అమలుచేస్తే కార్పోరేట్ రంగానికి కేంద్రము ఊడిగము చేసినట్లే నకిలి విత్తనాల వలన నష్టపోతే నష్ట పరిహరము ఇచ్చిన దాఖాలలే లేవు అందు కోసము తక్షణమే విత్తనము ముసాయిదా బిల్లులు తక్షణమే ఉఫసంహరించాలి లేకుంటే అన్ని రైతు సంఘాలను కలుపుకోని పెద్ద ఎత్తున ఉద్యమాలు కోనసాగిస్తామని కేంద్రానికి హెచ్చరిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రైతు సంఘము నాయకులు నారాయణ, ఆదినారాయణ, నాగేంద్ర, రంగనాయకులు, సుధాకర్గౌడ్,నారాయణస్వామి, కిరణ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

**ఎరుకుల కులస్తులు తహసీల్దార్ కు వినతి**



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఎరుకుల కులస్తుల ఆరాధ్య దైవం అయిన ఏకలవ్యుని విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మండలంలోని ఎరుకుల కులస్తులు స్థానిక తహసీల్దార్ మారుతీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గోరంట్ల టౌన్ మరియు మండలంలో ఎరుకుల కులస్తులు దాదాపు పదివేల మంది జనాభా నివసిస్తున్నాం, మా కులపు ఆచారాలు, కట్టుబాట్లు, సంస్కృతి, పండుగలు, గోరంట్ల మండలంలో మాకంటూ మా కులదైవము ఏకలవ్య మహారాజు విగ్రహం లేనందున మా ఎరుకల కులస్తులు చాలా ఇబ్బంది పడుతున్నాం, అంతేకాకుండా ఆషాడ మాసం తొలి ఏకాదశి రోజున ఆయన జన్మదినాన్ని చేసుకోవాలన్న కూడా మాకంటూ ఏకలవ్య విగ్రహం లేదు ప్రతి కులం వారికి వారి కులము యొక్క మూల పురుషుల విగ్రహాలు ఉన్నాయి. మాకు కూడా మా ఏకలవ్య విగ్రహాము మరియు ఏకలవ్య భవనము ఏర్పాటు చేయవలసిందిగా ఏపీ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ గోరంట్ల మండల ఎరుకల కులస్తులు తమరిని కోరుకుంటున్నామన్నారు. ఏకలవ్య విగ్రహం కొరకు స్థలం మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్టి ఎస్సి విజిలెన్స్ మాంటింగ్ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, మాజీ ఎంపీటీసీ మునిస్వామి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహప్ప, వర్ణప్ప, రమణప్ప, సురేష్, శ్రీనివాసులు, కిష్ట తదితరులు పాల్గోన్నారు.

# రైతు వ్యతిరేక నూతన విత్తన చట్టం బిల్లును వెనక్కి తీసుకోవాలి

**- జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి నాయకుల డిమాండ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విత్తన చట్టం బిల్లును వెనక్కు తీసుకోవాలని జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద రైతు సంఘాల నాయకులు నూతన విత్తనం చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు జిరాక్స్ కాపీలను దహనం చేశారు. ఈసందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు లుమాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కారు కార్పోరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టబెట్టడానికి . నూతన విత్తన బిల్లును ప్రవేశపెట్టిందని మోడీ సర్కారు వచ్చినప్పటినుండి రైతులు వద్ద నుండి వ్యవసాయాన్ని లాక్కొని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తుందని ప్రయత్నిస్తోందని తెలిపారు .వ్యవసాయం మూడు నల్లచట్టాలను 2020లో తీసుకొచ్చిందని పై దేశ వ్యాప్తంగా రైతంగంలో ఆగ్రహవేశంలో రావడంతో రైతుల యొక్క పట్టుదల తో ఉద్యమించడంతో ఈ ఉద్యమం కి భయపడి నరేంద్ర మోడీ నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకున్నాడనీ తప్ప నరేంద్ర మోడీ మనసులో ఎప్పటికీ వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకి కట్టపెట్టాలని ఆలోచన మారలేదన్నారు. ఇకనైనా మార్చుకోకపోతే రైతు ఉద్యమానికి నరేంద్ర మోడీ సర్కారు కొట్టుకుపోతుందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు జిల్లా అద్యక్షులు డి. చెన్నప్పయాదవ్, బి హెచ్. రాయుడు, ఎపి. కౌలురైతు సంఘం జిల్లా అద్యక్షుడు వి. టి. రామాంజనేయులు, కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ, మరో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. బాలరంగయ్య, రైతు కూలి సంఘం జిల్లా సహాయకార్యదర్శి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వైఫ్ ప్రెసిడెంట్ బండి రామకృష్ణ, పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి,రైతు సంఘం నాయకులు మనీల వెంకటరాముడు, నాగేష్, కుళ్ళాయప్ప, ఛలపతి, తదితరులు పాల్గొన్నారు.

# 10న న్యాయ శాస్త్ర విభాగంలో "రాజ్యాంగం" పై సదస్సు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగంలో "భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకుందాం,కాపాడుకుందాం" అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ,జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్,ప్రధాన వక్తగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు,విశ్రాంత అధ్యాపకులు ఎ.చంద్రశేఖర్ లు హాజరవుతారని అన్నారు. ప్రస్తుత తరం విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని,అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కూడా అదే రోజు అని ఆయన తెలిపారు. కావున వర్సిటీలోని విద్యార్థిని,విద్యార్థులు అధ్యాపకులు,ఉద్యోగులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

# బిజెపిలోకి పలువురు ముస్లింలు చేరిక

**సాదరంగా ఆహ్వానించిన హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేనేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం 38వ వార్డుకు చెందిన టిప్పు సుల్తాన్, వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్రబృందం భారతీయ జనతా పార్టీ ధర్మవరం నేత జమీర్ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీలో చేరారు. మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. హరీష్ బాబు మాట్లాడుతూ హరీష్ బాబు, టిప్పు సుల్తాన్ వారి స్నేహితులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి దిశ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం, రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా ధోరణితో ప్రేరణ పొంది పార్టీలోకి చేరడం ఆనందదాయకం అన్నారు. ధర్మవరం అభివృద్ధి పథంలో మీ అందరి భాగస్వామ్యం ఎంతో కీలకం అని తెలిపారు. అలాగే, టిప్పు సుల్తాన్, వారి మిత్రబృందం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున వీరందరికీ హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను అని హరీష్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతుకుంట అంగజాల రాజు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు జమీర్, నబీరసూల్, చిన్న లింగమయ్య, వద్దే శినా, బోయ నరసింహులు, బిల్లే శ్రీనివాసులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం అందించిన

# వెంకటేశు సుంకమ్మ దంపతులు

**108 టెంకాయలను కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు**





కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆలయ అభివృద్ధికి ఎరుకల వెంకటేశు సుంకమ్మ దంపతులు పదివేల రూపాయలు విరాళం అందించారు. అలాగే వారి వారి మొక్కుబడలు ప్రకారం శ్రీ అయ్యప్ప స్వామికి 108 కొబ్బరికాయలను కొట్టి మ్రొక్కుబడి తీర్చుకున్నారు. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో, గతంలో అందించి శాశ్వత సభ్యులుగా చేరారు. మీరు దేవాలయంలో ఏ పని జరిగిన మా వంతు సాయ సహకారాలు అందిస్తామంటూ ముందుకు వస్తున్నారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న సత్రమునకు తలుపులు లేనందున ఆ విషయాన్ని అన్నదాన కమిటీ గ్రూపులో ఎవరైనా దాతలు ఉంటే సహకరించాలని కోరగా మా వంతు పదవేల రూపాయలు అందిస్తామని వెంకటేశులు, సుంకమ్మ దంపతులు ముందుకు వచ్చారు. సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పదివేల రూపాయలు గురు స్వామి చిక్కన్న స్వామికి అందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, ఆలయ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కురుబ శివ, సాయి చరణ్, భక్తులు, మాలభజన స్వాములు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

**- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని వసతులు, విద్యార్థుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న పేర్కొన్నారు. సోమవారం నగరంలోని నెం 3 బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం, సరైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని .. ఉన్నత చదువులు చదువుకొని.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థుల సురక్షిత మంచినీరు అందించడానికి మినరల్ వాటర్ ప్లాంట్ అవసరం ఉందని, విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి, ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు , విద్యార్థినీలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో...
# కూటమి ప్రభుత్వం విఫలం

## ప్రభుత్వమే పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు, మోపిడి సర్పంచ్ ఎం సిద్ధప్ప తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు విభాగం నాయకులు సిద్ధప్ప, పార్టీ మండల కన్వీనర్ ఎర్రిస్వామి రెడ్డి, ఎం అశోక్ కుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింట్వాల్ రూ.2400కు పంటను ఎక్కడా కొనడం లేదని, దళారులకు క్వింటాల్ రూ.1600కు అమ్మి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నట్లు వాపోయారు. రైతులు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని విమర్శించారు. అరటి, మొక్కజొన్న, కంది, వేరుశనగ, వరి, ఉల్లి ఇలాంటి పంటలకు మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట దిగుబడులను కొనుగోలు చేయాలని డిమాండ్



చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందించడం లేదని గుర్తు చేశారు. గత వైకాపా పాలనలో ఇన్సూరెన్స్ తో పాటు రైతులకు అన్ని రకాల సేవలు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండేవని తెలిపారు. ధరల స్థిరీకరణ కింద రూ.300కోట్లు కేటాయించడం వల్ల నష్టపోయిన రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా పంట ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేదంటే తమ ప్రభుత్వానికి రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. సంబంధిత వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, పార్టీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, కౌడికి గోవిందు, సర్పంచులు శ్రీరాములు, మల్లెల జగదీష్, దయ్యాల నాగరాజు, డిష్ సురేష్, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంత పురం లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. మా అమ్మానాన్నలు రాణి ప్రమీల, మల్లికార్జున వారి పెళ్లి రోజున పురస్కరించుకొని, అలాగే మా నాన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్ర మము చేశామన్నారు. ఈ కార్యక్రమానికి శారద బుక్ స్టాల్ యజమాని శివ రాజ ప్రసాద్ సహకరించారన్నారు. ఇవాళ దాదాపు 200 మందికి అన్నదా నం చేసామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి కిష్టప్ప నబిర సూల్ చంద్రశేఖర్ రవికుమార్ కృష్ణారెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# శెట్టూరు వైఎస్ఆర్సిపి నాయకులకు కీలక పదవులు కేటాయించిన అధిష్టానం

## తలారి రంగ అయినా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండలానికి సంబంధించిన వైఎస్సార్ సీపీ నాయకులకు ఇటీవల కేటాయించిన రాష్ట్ర, జిల్లా కమిటీ లో ప్రత్యేక స్థానాలు కల్పించారు. వై కా పా ఎస్ సి సెల్ రాష్ట్ర సమితి కార్యదర్శిగా టైలర్ వన్నూరు స్వామి, జిల్లా ఎస్ఎస్ఎల్ ఉపాధ్యక్షులుగా లింగప్ప, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీగా శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులంతా పట్టణంలోని వై కా పా పార్టీ కార్యాలయంలో, మండల కన్వీనర్ హనుమంత రాయుడు , ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, బూత్ కన్వీనర్ దొడ్ల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వై కా పా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తమకు ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపితానికి, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మైనారిటీ విభాగం జిల్లా కార్యదర్శిగా తంజిల్ బాషా నియామకం



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: మైనారిటీ విభాగం అనంతపురం జిల్లా కార్యదర్శిగా తంజిల్ భాషా నియమి తులయ్యారు. ఈ సందర్బంగా తంజిల్ బాషా కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాల యంలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు జిల్లా స్థాయిలో ఈ ముఖ్యమైన పదవిని కేటాయించేందుకు సహకరించినం దుకు తలారి రంగయ్యకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తంజిల్ భాషా పేర్కొన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త మెట్టు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల పరిధిలోని అంబాపురం గ్రామ వాస్తవ్యులు, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, బసవరాజు ఆహ్వానం మేర కు నేడు అంబాపురం గ్రామంలో వారు నిర్వహించిన, నూతన గృహప్రవేశంలో ఏర్పాటు చేసిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారేన్న, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి హల్లి నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలో పలు కీలక నియామకాలు

## తలారి రంగయ్యను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన శెట్టూరు మండల నాయకులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులకు పార్టీలో సముచిత స్థానం లభించింది. పార్టీ అధిష్టానం తాజాగా ప్రకటించిన కమిటీలలో పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు. శెట్టూరు మండలానికి చెందిన నాయకులలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా టైలర్ వన్నూరుస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా లింగప్ప, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీగా శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులంతా కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో శెట్టూరు మండల కన్వీనర్ ఎంఎస్ హనుమంతరాయుడు, ఎంపీపీ సోమనాథరెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ దొడ్ల తిప్పేస్వామిలతో కలిసి కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని వారు తలారి రంగయ్యకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయండి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన యలగలవంక గ్రామస్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని యలగలవంక గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలి అని గ్రామస్థులు సంతకాలు చేసి సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు వినతి పత్రం అందించారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు గ్రామంలో గణినయంగా పెరుగుతున్న జనాభాతో పాటు, గ్రామంలో ఉన్న రెండు ఎన్నికల బూత్ లో 1242మంది ఓటర్లు దాదాపు 2వేల మంది జనాభా ఉందని, ఇప్పటికే జిల్లా పరిషత్ హై స్కూల్ కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ప్రస్తుత పంచాయతీ (నరసాపురం) 5 కెఎం దూరంలో ఉన్నందన మా గ్రామం అభివృద్ధి లో వెనుకబడి ఉన్నది అని, మా గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేస్తే, ప్రభుత్వం నుండి వచ్చిన మా నిధులు మా గ్రామానికి సొంతంగా వాడుకోవడానికి వీలు పడడంతో పాటు, మా గ్రామం అభివృద్ధి సాధించేందుకు దోహద పడుతుందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికే మా గ్రామం అభివృద్ధిలోను, రోడ్లు, డ్రైనేజీ లేక గ్రామస్థులు ఇబ్బంది పడడంతో పాటు, మౌలిక, రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, మాకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేస్తే రానున్న ఎన్నికల్లో గ్రామస్థుల ఐక్యతతో ఏకగ్రీవ ఎన్నికకు ఇరుపార్టీ నాయకులు ఐక్యంగా సహకరించి, ప్రభుత్వం నుండి వచ్చే నిధులలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకొంటామని గ్రామస్తులు తెలిపారు.

# వైసీపీ జిల్లా కార్యదర్శిగా పోలార్పు నరేష్ నియామకం..

## మాజీ ఎంపీ తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కార్యదర్శి

## అంకితభావంతో పార్టీలో... నూతన జిల్లా కార్యదర్శి నరేష్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వైసీపీ కార్యదర్శిగా పోలార్పు నరేష్ నియామకం చేసినట్లు వైసీపీ కేంద్రాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.... మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, నాపై విశ్వాసంతో జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారని, పార్టీ బలోపేతానికి, పార్టీ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, కృషి చేస్తానని నూతన జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు. కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాలను, తూచా తప్పక పనిచేస్తానని, పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటారని కార్యదర్శి పేర్కొన్నారు. అనంతరం వైసీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య కు నూతన జిల్లా కార్యదర్శి ఘన సన్మానం చేశారు.





మార్గశిరమాసం బహుళ చవితిని పురస్కరించుకొని సోమవారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో శ్రీ సంకష్టహర చతుర్థి వ్రతము నిర్వహించారు.

అనంతపురం మేజర్ న్యూస్

# నార్పల సత్యనారాయణ రెడ్డిని కలిసిన మండల కార్యదర్శి

**నార్పల మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి,మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ ని కలిసిన వైస్సార్సీపీ లో నూతనంగా నార్పల మండల కార్యదర్శి వేటూరి వెంకటనారాయణ రెడ్డి ని నియమించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ వైఎస్ఆర్సిపి పార్టీ కోసం పనిచేయాలని తెపిపారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసి డాక్టర్ సాకే శైలజానాథ్ ని ఎమ్మెల్యే చేసుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకొనే విధంగా పార్టీలో పని చేయాలని కోరిన నార్పల సత్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి గారిని మరియు మండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్ గారిని కలిసిన వైస్సార్సీపీ లో నూతనంగా నియమితులైన



నార్పల మండల కార్యదర్శి వేటూరి వెంకటనారాయణ రెడ్డి గారు ఈ సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ.. పార్టీలో ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ చురుగ్గా పనిచేయాలని సూచించారు అదేవిధంగా పార్టీ కోసం పనిచేసి డాక్టర్ సాకే శైలజానాథ్ గారిని ఎమ్మెల్యే చేసుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేసుకొనే విధంగా పార్టీలో పని చేయాలని కోరిన నార్పల సత్యనారాయణ రెడ్డి.

## సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చ
# జిల్లా అధ్యక్షుడిగా దస్తగిరి ఎంపిక



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా నల్లమాడ మండలం తిప్పయ్యగారిపల్లి గ్రామానికి చెందిన దస్తగిరి సాబ్ ఎంపిక చేసినట్లు జిల్లా నాయకులు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, నాయకత్వానికి మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా నాయకత్వ బాధ్యతలు అప్పగించడం పట్ల, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం అభినందనీయం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు దేశ భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు గా ఉండాలని పలువురు వక్తలు సోమవారం మండలం లోని శ్రీ బాలాజీ పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సురేష్ బాబు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి రామచంద్ర హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గర్భస్థ శిశువు మొదటి నెల నుంచి 9వ నెల వరకు ఎలా ఉంటుం దో విద్యార్థులు చూపి న ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్యత పై ఎంఈఓ మాట్లాడుతూ ఈ ప్రతిభకు ఈ సైన్స్ ఫెయిర్ ఒక గొప్ప నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు దేశానికి సేవలందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కుందుర్పి వై కా పా నాయకులు




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** వైకాపా రాష్ట్ర జిల్లా కమిటీలలో అధిష్టానం ఇటీవల ప్రకటించిన వివిధ పార్టీ పదవులలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఈ. రాము, ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శిగా జి. నాగరాజు నియమితులైన సందర్భంగా సోమవారం మండల నాయకులు కలసి మాజీ ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్యను పట్టణం లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పార్టీలో సముచిత స్థానం కల్పించి, నూతన బాధ్యతలు అప్పగించినందుకు గాను, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి, మాజీ ఎంపీ రంగయ్యకు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా, మాజీ ఎంపీ తలారి రంగయ్య నూతనంగా పదవులు చేపట్టిన నాయకులను అభినందించారు. పార్టీ పటిష్టతకు అందరూ సమష్టిగా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సమాజానికి
# వెలిగే జ్యోతులు

## - నిరుపేదలకు ఉచితంగా తోపుడుబండ్లు పంపిణీ చేసిన వీఆర్. రామిరెడ్డి, వి ఆర్ .వెంకటేశ్వర్ రెడ్డి...




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో సోమవారం నాడు వైసిపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 5 మంది నిరుపేద మహిళలకు 5 తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క తోపుడు బండి ఖరీదు 20,000 రూపాయలు 5 తోపుడుబండ్లకు లక్ష రూపాయలు విలువచేసే తోపుడుబండ్లను పంపిణీ చేయడం జరిగింది. మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకుని సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో విఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి అనే నేను నా కుటుంబం సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. మహిళలు సమాజంలో గౌరవంగా బతకాలన్న ఆశయంతో మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని ఏ ఇంట మహిళ కన్నీళ్ళకు గురవుతుందో ఆ ఇండ్లు కానీ, ఆ రాష్ట్రం కానీ, ఆ దేశం కానీ బాగుపడదు. ఈ సేవా కార్యక్రమాలన్నీ నేను నా కుటుంబం లబ్ధిదారుల వల్ల ఏదో ఆశించి కానీ వారి వల్ల ఏదో లబ్ధి చేకూరుతుందోనని కానీ ఆశించి ఈ సేవలు చేయడం లేదు. గతంలో కూడా వీఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి అనే నేను నా కుటుంబం వందలాదిమంది పేదలకు తాడిపత్రి పట్టణంలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం జరిగింది. తాడిపత్రి నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. బాధిత నిరుపేదలకు ఉచిత అంబులెన్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పేద ఆటో కార్మికులకు కూడా డౌన్ పేమెంట్ కట్టి450 ఆటోలకు పైగా ఆటోలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ కూడా ఆటో డ్రైవర్లకు పంపిణీ చేయడం జరిగింది. తాడిపత్రి పట్టణంలో రానున్న రోజులలో కూడా విడతలవారీగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పేరం ఆదినారాయణ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జయరాం, రామకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీ చేయాలి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమంలో కనకూరు గ్రామపంచాయతీ బై ఫర్గేషన్ చేయాలని, అందులో ముచ్చర్లపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు ఎమ్మార్వో లకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముచ్చర్లపల్లి గ్రామానికి అతి సమీపంలో ఉన్నటువంటి గ్రామాలు చౌళురు, మల్లేటిపురం ఈ రెండింటిలో ఏదో ఒక గ్రామంలో మా గ్రామం నందు చేర్చి, ముచ్చర్లపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ రెండు గ్రామాలను చేర్పించలేని పక్షంలో ముచ్చర్లపల్లి గ్రామాన్ని పంచాయితీగా ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శెట్టురు మండలం ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంత రాయుడు, సర్పంచ్ ఆవేరి వెంకటేశులు ఎంపీటీసీ నాగమణి ప్రహల్లాద, కళ్యాణదుర్గం కాన్స్టెన్సీ బీసీ సెల్ అధ్యక్షులు వాల్మీకి విజయ్ కుమార్, వాల్మీకి మాదయ్య బోయ జయరాములు వీరనాగప్ప మెంబర్ రంగప్ప, శాంతి కుమార్, చిత్తరంజన్, చిత్రలింగ, యు ఆంజనేయులు, మరియు ముచ్చర్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఏపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోండి

## - టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం మరియు సపోజ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ప్రభువుకు మహిమకరముగా జరిగింది... ఉదయం 10 గంటలకు అనంతపురం పట్టణంలోని సోమనాథనగర్ సిల్యోము ఏజీ చర్చ్ నందు ఘనంగా జరుగింది. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ రెవ. యం. తిమోతి రావు పాల్గొని వాక్యసందేశం అందించారు. ఈటె స్వామిదాసు మాట్లాడుతూ స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవ వేతనం, జెరూసలేం యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాల ఉన్న కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచి రెన్యువల్ చేసుకున్నందుకు అవకాశం కల్పించారని, చర్చి నిర్మాణాలకు నిధులు,బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులుమంజూరు చేయడం జరిగిందన్నారు. భారత దేశం లో ఏ ముఖ్య మంత్రి ఇవ్వని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ఇన్ని సంక్షేమ పథకాలను ఇస్తున్నందులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవ ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రెసిడెంట్ యెషయా , వైస్ ప్రెసిడెంట్ సి. అనిల్ కుమార్, సెక్రటరీ వరప్రసాద్ ,పాస్టర్ కురియన్ డానియల్, సలహాదారులు. రెవ నెహెమ్యా నాయక్ ,రెవ ఎస్. బి. సచార్ , రెవ. ప్రతాప్ కుమార్ , పాస్టర్ ఆడమ్ ,పాస్టర్ డేనియల్ కొండయ్య , పాస్టర్ డేవిడ్ రాజు , పాస్టర్ జీవరత్నం ,పాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి పాస్టర్స్ వారి కుటుంబాలతో సుమారుగా 300 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి పాస్టర్స్‌కు బహుమతులు ఇవ్వడం జరిగింది.



# కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

## - హాజరైన వైఎస్ఆర్సిపి నాయకులు.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని 11వ వార్డులో సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీపార్టీ రాష్ట్ర మున్సిపల్ వింగ్ జాయింట్ సెక్రెటరీ రెహానా అన్సర్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను కొనసాగిస్తే పేదలకు వైద్య విద్యలో న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రైవేటీకరణ చేస్తే ధనికులకు మాత్రమే న్యాయం జరిగే అవకాశం ఉంది కావున ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కొనసాగించి పేదలకు వైద్య విద్యలో న్యాయం జరిగే విధంగా చూడాలని కూటమి ప్రభుత్వాన్ని వైస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వింగ్ జాయింట్ సెక్రెటరీ రెహానా అన్సర్ ఖాన్ , మాజీ మున్సిపల్ ఛైర్మన్ తనయుడు జయరాజు, మాజీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి ,కన్వీనర్ సతీష్, కృష్ణమూర్తి, కో ఆప్షన్ ఫక్రుదిన్ , పట్టణ ఉపాధ్యక్షులు మధు, మహిళా అధ్యక్షురాలు అంజలి ,రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా గాన గంధర్వ ఘంటసాల జయంతి



**హిందూపురం మేజర్ న్యూస్ :-** పట్టణం లోని కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కళాకారుల ఐక్యవేదిక భవనం నందు ఆదివారం గాన గంధర్వ ఘంటసాల జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూపురం కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పూల తోట శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఘంటసాల అభిమానులు , స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు, తెలుగురాష్ట్రాల కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నరేష్ అభిమానులు తదితరులు పాల్గొని ఘంటసాల పాటలను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో కళకళాకారులు ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ పూల తోట శివకుమార్, బిజెపి నాయకులు చలపతి, గాయకులు మల్లేష్ ,నారాయణ ,రామలక్ష్మి ,ఎస్సార్ విజయలక్ష్మి, సంపూర్ణ ,శోభ ,మిమిక్రీ కళాకారులు నారాయణస్వామి, ఉదయ్ కుమార్, రామమూర్తి, నాగభూషణ, మిలిటరీ చలపతి, ఆర్ వి 58 మెలోడీస్ రాజు, మండల విద్యాధికారి గంగప్ప, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, ఆర్ఐ శివన్న, ప్రదీప్ , చరణ్ ,నందకుకుమార్ , దేవాంగంశంకరప్ప, దాసప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారుల ఐక్యవాదిక అధ్యక్షులు పూల తోట శివకుమార్ ,ముఖ్య అతిథులు ,గాయకులు ,మిమిక్రీ ఆర్టిస్టులను ఘనంగా సన్మానించారు.

# మన్నీల పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకూ 60 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇందులో ఎక్కువ మంది బాలికలు ఉన్నారని, అయితే పాఠశాలలో బాలికలకు, మహిళా ఉపాధ్యాయినిలకు సరిపడ, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, గతంలో నాడు- నాడు కింద చేపట్టిన పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, ప్రహరీ గోడ కూలిపోయి అధ్వానంగా ఉందని, వెంటనే పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, త్రిలోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పొగ మంచులో ఎం ఎస్ ఎస్ సాదిక్



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 08:** అనంతపురం నగరాన్ని సోమవారం ఉదయం పొగ మంచు కప్పేసింది. దీంతో ఉదయం పొగ మంచు లో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ పార్టీ జెండా తో రుద్రంపేట పంచాయతీలో తిరుగుతూ సందడి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అర్బన్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని తెలిపారు.

# హిందూపురం జిల్లా కేంద్రంపై ఉద్యమం ప్రారంభించిన ప్రజా సంఘాలు





**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని హిందూపురం పట్టణం లోని అన్ని ప్రజాసంఘాలు ఇందిరాపార్క్ లో న్యాయవాది ఇందాద్ అధ్వర్యంలోబీఎస్పీ శ్రీరాములు అధ్యక్షతన సామాజిక సేవకుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ నేతృత్వంలో దాదాపు 25 ప్రజా సంఘాలు సమావేశమై అనంతరం అంబేద్కర్ సర్కిల్ కు వెళ్లి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పూల మాలవేసి వినతి ని సమర్పించారు.గతం లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్వయంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో హిందూపురం జిల్లా కోసం ఉద్యమించారని రాష్ట్రంలో తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే హిందూపురం జిల్లా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల కోసం ఏర్పాటు చేసిన మంత్రుల సబ్%-%కమిటీ, హిందూపురాన్ని ఒక్కసారి కూడా పరిశీలించకుండానే, ప్రజల అభిప్రాయాలు%-%వినతులు సేకరించకుండానే, ఇటీవల మూడు జిల్లాలను ప్రకటించడం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

**హిందూపురం అవసరమైన అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కలిగి ఉన్న నగరం** 3 లక్షలకు పైగా జనాభా ఉన్న ముఖ్య పట్టణం జిల్లాగా ఏర్పడడానికి అర్హతలను పూర్తిగా సాధించిన ప్రాంతంఅని అయినా కూడా కమిటీ వీటిని ఏవీ పరిగణలోకి తీసుకోకుండా కొత్త జిల్లాలను ప్రకటించడం హిందూపురం ప్రజలపై తీవ్రమైన అన్యాయం అని మండిపడ్డారు. ఇప్పటికైనా, సబ్-కమిటీ హిందూపురానికి వచ్చి ప్రజల అభిప్రాయాలు తీసుకొని, వాస్తవ పరిస్థితులను చూసి, హిందూపురం జిల్లాను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలనీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హిందూపురం జిల్లా చేయాలని పదేపదే డిమాండ్ చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ మాటను ఈ పట్టణ ప్రజలు అసలు మరచిపోలేదనీ గుర్తు చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వెంటనే సీఎం తో ఈ విషయంపై మాట్లాడి హిందూపురం జిల్లాను సానుకూలంగా ప్రకటించేలా కృషి చేయాలి అని ప్రజల తరపున కోరుకుంటున్నామని ఇచ్చిన నిలబెట్టుకోవాలని ప్రజా సంఘాలు నాయకులు హిందూపురం జిల్లా కేంద్రం సాధన సమితి గా ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాల సమక్షంలో హిందూపురం జిల్లా కేంద్రం సాధనకు త్యాగాలకు సిద్దమని కార్యాచరణ కు హిందూపురం జిల్లా కేంద్రం సాధన సమితి కమిటీ ఏర్పాటు చేసి హిందూపురం జిల్లా కేంద్రం సాధనకు ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ బహుజన సమాజ్ పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రవికుమార్ ,కుల వివక్ష పోరాట సమితి. ఎంఐఎం పార్టీ నాయకులు. ఎస్డీపీఐ పార్టీ నాయకులు. ఎరుకుల హక్కుల సంఘం ఈశ్వరయ్య వైస్సార్సీపీ నాయకులు అమానుల్లా కాంగ్రెస్ నాయకులు జమీల్ న్యాయవాదులు రామచంద్ర రెడ్డి వన్నూరప్ప పలు విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి ,చంద్ర శేఖర్ రెడ్డి , కదరిష్ , వంశీ ఉదయ్,శ్రీరాములు హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఖరికి నిరసనగా... తహశీల్దార్ కార్యాలయానికి తాళాలు




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలం లో ప్రజలు, రైతులు పట్ల గుదిబండలా మారిన చుక్కల భూములు, ఫ్రీ ఓల్డ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు చేపడుతున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం తాసిల్దార్ కార్యాలయానికి తాళాలు వేస్తున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి, ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్యాలయానికి తాళాలు వేసి ఆందోళనలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ 1954 ముందు పాత పట్టా భూములను చాలా వరకు 2018 నుండి 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చి చుక్కల భూములుగా నమోదు చేయడం జరిగిందన్నారు. అత్యంత విలువైన వ్యవసాయ, వ్యవసాయేతర భూములను నిషేధిత జాబితా నుండి నేటి వరకు తొలగించక పోవడంతో వాటి క్రయ విక్రయాలు ఆగిపోయాయని, తద్వారా రైతులు ప్రజలు తమ దైనందిన అవసరాలు, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు, పిల్లల విద్య, ఉపాధి, వివాహాలకు అవసరమైన సొమ్ముల కొరకు వాటిని విక్రయించలేని పరిస్థితి కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందు లకు గురి అవుతున్నారన్నారు. గత తెలుగుదేశం పాలన లో భూములను చుక్కల భూములుగా నమోదు చేసి నేటికీ కూటమి ప్రభుత్వం తొలగించక వాయిదాలు వేస్తోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల పేరిట రెవెన్యూ అధికారులు ఎన్ఓసీల పేరుతో ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరిం చకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న బాధ్యతను తెలుపుతోందన్నారు. చుక్కల భూముల పేరిట భూములు అవిక్రయా లకు దూరం కావడం తో ప్రజలు రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, రుణాల ఊబిలో చిక్కుకున్నారని, రైతాంగ సమస్యల గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఫ్రీ ఓల్డ్ భూములపై నిషేధాన్ని ఎత్తివేయాలని లేనిచో పార్టీ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పయ్య, రామకృష్ణ, రమేష్ నాయుడు, శంకర, మధు, వెంకటేష్, కొండయ్య పలువు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కాలేజీలకు కొమ్ముకాస్తున్న ఆర్ఐఓ, ఆర్జెడి



**అనంతపురం కలెక్టరెట్** ఈరోజు అనంతపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దులచెరువు మల్లి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓపై ఆర్ జెడి లపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేసారు.. వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ జూనియర్ కాలేజ్ ల కు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లేకుండా అర్హత లేకపోయినా అధ్యాపకులతో విద్యాభ్యాసం చేపిస్తూ విద్యార్థులతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూన్నారని పలు మార్లు పిర్యాదు లు చేసిన ఆర్ ఐ ఓ, ఆర్ జెడిలు నిమ్మకి నిరేత్తినటు వ్యవహరించడం ప్రైవేట్ కాలేజీ ల యజమాన్యా లతో లాలూచీపడి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోందని. అందులో భాగంగా శ్రీ గీతం జూనియర్ కళాశాలలో అర్హత లేకపోయినా ఆ కాలేజీకి సంబంధించి అక్రమ మార్గంలో పర్మిషన్లు ఒకచోట! నిర్వహిస్తున్నది మరొకచోట!! అని ఎంతోమంది విద్యార్థిని,విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా విచారణ చేయమని ఆర్ ఐ ఓ,ఆర్ జెడి లకు ఆదేశించడం జరిగిందని పిర్యాదు ను తుంగలో తోక్కి ఎటువంటి విచారణ జరపకుండా కంప్లైంట్ ను క్లోజ్ చేయడం జరిగిందని ఇటువంటి అధికారులు బాధ్యత లేకుండా కేవలం డబ్బుకే ప్రాధాన్యత ఇస్తూన్న ఇటువంటి అధికారుల పైన విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించి చట్టపరమైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో చిరంజీవి, రాష్ట్రా అధికార ప్రతినిధి, జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు,జై భీమ్ సేన అధ్యక్షుడు ఆకులేడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# రస్తా సమస్యను పరిష్కరించిన అధికారులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తూర్పు నడింపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి ఉన్న రాస్తాను సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిర్వహించిన ప్రజాదర్బార్ లో వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సమస్య ను ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించడం తో సోమవారం గ్రామాన్ని సందర్శించి అందరి సమక్షంలో సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో పార్థసారథి, ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి, ఎస్సై వలిభాష, కూటమి నాయకులు పోల్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన వడ్డే శ్రీకాంత్

### -దీక్షలో ఉన్న 200 మంది స్వాములకు అన్నదానం



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములకు సోమవారం పరిగి వడ్డేశ్రీకాంత్ మరియుకుటుంబసభ్యులు అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తుల ఆశీర్వాదం తీసుకొని, తరువాత వారికి భోజనం, అన్న ప్రసాదం వడ్డించారు. ఎంతో పవిత్రంగా, నియమ, నిష్ఠలతో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అన్నదానం మహాదానమని వడ్డే శ్రీకాంత్ (కవిత )ఈ సందర్భంగా అన్నారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన శ్రీకాంత్ కి గురు స్వామి నరసింహప్ప లింగారెడ్డి శాలువ కప్పి సన్మానించారు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కుటుంబంపై చల్లని చూపు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తీరిన వీధికుక్కల బెడద



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చొరవతో మండల కేంద్రంలో వీధికుక్కల బెడదకు పరిష్కారం చూపించారని ఒడిసి యువ సైన్యం సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానిక టౌన్ నందు వీధి కుక్కల బెడదతో వృద్ధులు, చిన్నపిల్లలు, పాదచారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ నే వారిని, వారు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కుక్కల బెడద సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పందించారని, అందుకు సంతోష దాయకమన్నారు. అందులో భాగంగా సోమవారం గుంటూరు నుండి వాహనంలో వచ్చి వీధి కుక్కలను వెతికి వాహనంలో భద్రంగా ఉంచుకు న్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి, ఈఓఆర్డి, అంజనప్ప వీధి కుక్కల పట్టివేతను గురించి తెలుసుకున్నారు. వీధి కుక్కల బెడద తీర్చిన ఎమ్మె ల్యే సింధూర రెడ్డికి యువ సైన్యం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము మండి పాటు



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని హిందూపురం జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా మండిపడ్డారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కోట్లది భక్తులకు అత్యంత పవిత్రమైన స్థలమని అలాంటి ప్రాంతంలో జరిగిన ఘటనలను చిన్న తప్పులుగా అభివర్ణించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కల్తీ నెయ్యి పరకామణి లోపాలు ఆలయాల పరిరక్షణలో జరిగిన నిర్లక్ష్యం , అనేక ఎక్స్ప్రయిరీలను పట్టించుకోని తీరు అన్ని గత ప్రభుత్వం వైయస్ జగన్ పాలనలో సర్వ సాధారణమైపోయాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై జరిగిన ఇబ్బందులకు జగన్ ప్రత్యక్షంగా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మతపరమైన అంశాలపై అవహేళన చేసే విధమైన వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి పారదర్శక సంక్షేమం అనే మూడు రంగాల్లో సమతుల్యాన్ని పాటిస్తూ ప్రజలకు మంచి చేస్తుందని తెలిపారు.

## భక్తరపల్లి,లక్ష్మీనరసింహస్వామి, జిల్లడగుంట,ఆంజనేయ స్వాములను దర్శించుకున్న మాజీ మంత్రి..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం భక్తరపల్లి,జిల్లడ గుంట,గ్రామాలలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన లక్ష్మీనరసింహస్వామి, ఆంజనేయస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ మంత్రి మరియు సి,డబ్ల్యూ సి మెంబర్, నీలకంఠాపురం రఘువీరారెడ్డి,తదితరులు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

# ప్రభుత్వమే కొనసాగించాలి

### - ప్రజాసంఘాల నాయకుల డిమాండ్.



మడకశిర, మేజర్ న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాల ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను కొనసాగించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పట్టణంలో మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ నరసింహామూర్తి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపకులు హనుమంతు, సామాజిక సేవ నాయకురాలు, సిపిఐ కార్యదర్శి ఆర్.పవిత్ర అదేవిధంగా పట్టణం లోని పలువురు వ్యాపారస్తులు కూడా మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాలు చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహామూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను కొనసాగిస్తే పేదలకు వైద్య విద్యలో న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రైవేటీకరణ చేస్తే ధనికులకు మాత్రమే న్యాయం జరిగే అవకాశం ఉంది కావున ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కొనసాగించి పేదలకు వైద్య విద్యలో న్యాయం జరిగే విధంగా చూడాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, బాలకృష్ణారెడ్డి, టి డి పల్లి మంజు. తురకవాండ్లపల్లి చిరంజీవి, అశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ లను అందజేసిన ఆర్టీవో వివిఎస్ శర్మ



కదిరి, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండల మండల వ్యాప్తంగా ఉన్న 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్న కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు కదిరి ఆర్టీవో వివిఎస్ శర్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, అందుకోసం ఈ మోడల్ పేపర్స్ విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తాయని ఆర్టీవో పేర్కొన్నారు. సందర్భంగా నే యూటీఎఫ్ ఆధ్వర్యంలో వీటిని ముద్రించడం జరిగిందని, తాత బ్రహ్మానంద రెడ్డి, ట్రాన్కో ఏడీఈ శ్రీనివాస్ సహకారంతో 20000 విలువచేసే పుస్తకాలను విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు చెన్నకృష్ణ ,ఓబులరెడ్డి, మేనేజింగ్ ట్రస్టిక్ లక్ష్మీదేవి ప్రధాన కార్యదర్శి పురుషో త్తమ నాయక్, యుటిఎఫ్ నాయకులు రమేష్ కె సునీల్ కుమార్ కేజీబీవీఎస్ఓ. లక్ష్మి ప్రధాన ఉపాధ్యా యులు శంకర్ బాబు, స్వరూప, సుభానుల్ల, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓబీసీ వర్గాల అభ్యున్నతికి సేవలందిస్తా

### -ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన ఓబీసీ వర్గాల అభ్యున్నతికి ఆయా వర్గాల ప్రతినిధులు, కూటమి ప్రభుత్వ సహకారంతో తన వంతు సేవలందిస్తానని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికైన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, పార్టీ అగ్ర నాయకులు తనపై ఉంచిన నమ్మకం నిలుపుకొనేలా పార్టీ పటిష్టతకు, పురోగతికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి, ఓబీసీల సమగ్ర అభివృద్ధి సంక్షేమానికి, అర్హులైన ఓబీసీల కు ప్రభుత్వ పథకాలు అందించడానికి సాయిశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆదినారాయణ యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గల ఓబీసీలలో చైతన్యం కల్పించి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుకునేలా వారిని తీర్చిదిద్దడానికి బిజెపి పార్టీ అగ్ర నాయకులు. ప్రజా ప్రతినిధులు, కార్య కర్తల సహకారంతో అమలు చేస్తామన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, పార్టీ ఆశయాల సాధనకు క్రమశిక్షణ గల కార్యకర్తగా కృషి చేసే ప్రతి ఒక్కరికి బిజెపి పార్టీ తగు గుర్తింపు అందిస్తుందన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవితమ్మ



పెనుకొండ, మేజర్ న్యూస్: పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్‌ను సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, నీటి సరఫ రా, పరిశుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.హాస్టల్‌లో నివసిస్తున్న విద్యా ర్థులతో మంత్రి సవిత మ్మ నేరుగా ముచ్చటిస్తూ వారి సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు.భోజనంలో ఏవైనా లోపాలు ఉన్నాయా, నెలకు అందే వస్తువులు సమయానికి అందుతున్నాయా, చదువుకు కావాల్సిన వాతావరణం సరిగా ఉన్నదా అంటూ ప్రతి అంశాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలియ జేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్‌లో భద్రతా ఏర్పాట్లు,, వంట గది పరిశుభ్రత, గదుల శుభ్రత, వైద్య పరీక్షల రెగ్యులర్ ఫాలో అప్‌పై కూడా మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామంతో పాటు యోగా వంటివి చేయాలని మంత్రి సవితమ్మ విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మైదానం లో వాకింగ్ చేశారు. హాస్టల్ అభివృద్ధి కోసం ఇంకా అవసరమైన సదుపాయాల కోసం, త్వరలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## తవళం గుడికి వాటర్ ఫిల్టర్ విరాళంగా

# అందజేసిన సూర్యనాయక్ కుటుంబం



తనకల్లు, మేజర్ న్యూస్: తనకల్లు మండలం లోని తవళం శ్రీ సీతా రామాంజనేయ మందిరానికి వచ్చే భక్తులకు, పెళ్లిళ్లకు, ఫంక్షన్లు చేసుకున్నప్పుడు తాగడానికి తాగు నీరుతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఏదో ఒకటి చేయాలని తపనతో గేమే నాయక్ తాండ సర్పంచ్ మూడే కాంతమ్మ, భర్త సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్ నాయక్, బుడ్డాయికోట మహేష్ గార్ల చొరవతో నాయినిచెరువుపల్లికి చెందిన సూర్య నాయక్ కుటుంబ సభ్యులు సోమవారం చైర్మన్ ఈశ్వర్ రెడ్డి డైరెక్టర్ చెన్నకృష్ణ కి రెండు వాటర్ ఫిల్టర్లు విరాళంగా అందజే శారు.వారు చేసిన మేలును ప్రజలు మరవరు అనేక గ్రామాల నుంచి ప్రతి శనివారం పూజలకు వస్తుంటారని, ఈ సందర్భంగా దేవలం కమిటీ ప్రజలు సూర్య నాయక్ కి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్ ,తనకల్లు హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, తవళం డైరెక్టర్ చెన్న కృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మహేష్ నాయక్, మునిస్వామి నాయక్, రమేష్ నాయక్ , రాజన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన



పెనుకొండ, మేజర్ న్యూస్ : మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లీగల్ అధ్యక్షుడు ఎస్ విశ్వనాథ నాయక్, ఏపీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ డి నాగరాజు, సోమం దేపల్లి వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బి బాలాజీ, కే. అశ్వత్ నారాయణ, మున్సిపాలిటీ స్టాండింగ్ కమిటీ, న్యాయ వాదులు నాగిరెడ్డి , జావేద్, చంద్రశేఖర , గంగునాయక్, ఎం. నవీన్ కుమార్, వైఎస్సార్సీపీ నియోజకవర్గ యూత్ లీడర్ ప్రకాష్ రెడ్డి , న్యాయ వాదులు కచ్చిదారులు పాల్గొనడం జరిగింది.

## హిందూ సమ్మేళన మహోత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కందికుంటకు ఆహ్వానం



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వంద సంవత్సరాలు ప్రయాణంలో హిందూ సమాజాన్ని సమైక్య పరిచి ప్రపంచానికి విశ్వగురు గా హిందూ సమాజం పట్ల గౌరవభావం స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని వికసింప చేసినందుకు.. అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ ఈ నెల 13న పట్టణంలోని బాలికల కళాశాల మైదానం నందు హిందూ సమ్మేళనం మహోత్సవం ఏర్పాటు చేశారు. సోమవారం ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ లక్ష్మి నరసింహ స్వామి సేవా సమితి తరపున ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను కలిసి ఆహ్వానించడం జరిగింది. 13న సాయంత్రం నాలుగు గంటలకు ఈ సమ్మేళన కార్యక్రమం ప్రారంభమవుతుందని, ప్రతి హిందూ బంధువులకు ఇదే మా ఆహ్వానం గా పాల్గొనాలని సేవా సమితి సభ్యులు కోరారు.

## శరవేగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి



చిలమత్తూరు మేజర్ న్యూస్:- మండల పరిధి లోని చేనేపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా డ్రైనేజీ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామానికి ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య, పొలిటికల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, పి ఏ బాలాజీ గ్రామానికి విచ్చేసినప్పుడు స్థానిక తెలుగుదేశం నాయకులు, గ్రామ ప్రజలు డ్రైనేజీ లేదని వారికి తెలియజేశారు. వెంటనే వారు స్పందించి హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి స్థానిక తెలుగుదేశం సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, చేనేపల్లి జయప్పకు వెంటనే డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. వారి ఆధ్వర్యం లో డ్రైనేజీలు వేగంగా పనులు జరుగుతున్నాయి. చేనేపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి, తెలుగుదేశం నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ సుమతి



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో వెంకటనారాయణపల్లి క్రాస్ వద్ద సరిహద్దులోని వెంకటనారాయణ పల్లి క్రాస్ ప్రాంతంలో ఎస్సై సుమతి వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు లైసెన్సు, హెల్మెట్, అర్ సి తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యంగా కర్ణాటక మద్యం సరఫరా చేసిన మద్యం విక్రయించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహన దారులు మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలను నడపరాదని అలాంటి వారిపై కేసు నమోదు చేసి మా పై అధికారులు ఆదేశాలతో జైలుకు పంపిస్తామన్నారు. ముఖ్యంగా అతి చిన్నారులకు వారి కుటుంబ పెద్దలు వాహనాలు ఇస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి అలాంటి వారిపై అధికారుల ఆదేశాల మేరకు శిక్షలు విధిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గంగాధర్, జబివుల్లా , గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రజా పరిష్కార వేదికలో నార్పల తహశీల్దార్‌పై ఫిర్యాదు

నార్పల మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల తహసిల్దార్ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని. ప్రజా పరిష్కార వేదికలో లో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన మద్దులచెరువు మల్లి ఆధారాలతో వస్తున్న పత్రికా కథనాలను పరిగణనలోకి తీసుకోని విచారణ జరపాలని, సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నార్పల తహశీల్దార్ అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దులచెరువు మల్లి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం మద్దెలచెరువు మల్లి మాట్లాడుతూ నార్పల మండలంలో చామలూరు గ్రామ పొలం సర్వేనెంబర్ 213 లో 10 ఎకరాల 58 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని కలెక్టర్, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేయడం జరిగింది . ఈ ఫిర్యాదు పై స్థానిక తహశీల్దార్ అక్కడ ఎటువంటి అక్రమాలు జరగలేదని కేవలం 5 ఎకరాల74 సెంట్లు భూమిలో చిదంబర నాయుడు షెడ్ నెట్ ఏర్పాటు చేయుచున్నారని సదర్ ప్రాంతంలో ఎటువంటి ఆక్రమణలు జరిగినట్లు ఎటువంటి ఆనవాళ్లు లేవని సదురు ప్రాంతం చదునుగా ఉందని ముఖ్యమంత్రి కి పెట్టిన పిటిషన్ నే తప్పుదోవ పట్టించి ఫిర్యాదును కనుమరుగు చేశారన్నారు. ఐదు ఎకరాల 74 సెంట్లు షేడ్ నెట్ ఏర్పాటు



చేయడం, చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం. ఈ నేపథ్యంలోనే ఆక్రమణదారులతో లాలూచిపడి తప్పుడు నివేదిక ద్వారా జిల్లా కలెక్టర్ ను, ముఖ్యమంత్రి నే తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు నివేదిక ఇచ్చిన నార్పల ఎమ్మార్వో పైన చట్టపరమైన చర్యలు తీసుకొని విచారణ జరిపి భూ ఆక్రమణదారుల పైన చర్యలు తీసుకొని ప్రభుత్వం వారు భూమిని స్వాధీన పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్, జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు, చిరంజీవి, జై భీమ్ సేన అధ్యక్షుడు ఆకులేడు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

తనకల్లు, మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం శ్రీ సత్యసాయి జిల్లా 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక గర్ల్స్ హైస్కూల్ నిర్వహించారు. ఈ సమావేశంలో తనకల్లు మండల, జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ గా వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా లక్ష్మి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా జాఫర్ హుస్సేన్, అదనపు ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శిగా ఎన్వివిఎన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రవికుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. అలాగే తనకల్లు మండల గౌరవ అధ్యక్షులుగా మోహన్,ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ప్రభాకర్ నాయుడు, అదనపు ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, సిపిఎస్ కన్వీనర్ పురుషోత్తమరెడ్డి, ఎంటిఎస్ కన్వీనర్ శంకర, ఐటి కన్వీనర్ మహేశ్వర, మహిళా కన్వీనర్ నీరజ, ఫైనాన్స్ కమిటీ మెంబర్ నారాయణ, కార్యదర్శులుగా సురేష్ నాయక్, హరినాయక్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కృతజ్ఞతాభివందనాలు.. హసనాపురం చంటి



తనకల్లు, మేజర్ న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా హసనాపురం చంటిని నియమిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాసులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు నాగోతు, రాయల సీమ జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్లకు కృతజ్ఞతలు తెలిపారు. హసనాపురం చంటి మాట్లాడుతూ బిజెపి పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని, పార్టీని కింది స్థాయి వరకు బలోపేతానికి కృషి చేస్తానని, భారతీయ జనతా పార్టీలో సామాన్య కుటుంబంలో జన్మించి నేడు రాష్ట్ర స్థాయికి వెళ్లడం . తాను తనకల్లు మండల అధ్యక్షుడిగా ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్య డిగా శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గ సభ్యునిగా రెండుసార్లు ఓబిసి జిల్లా అధ్యక్షునిగా పనిచేసినట్లు ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గిరిజనులపై దాడులను అరికట్టాలి

### - జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మ మల్లికార్జున నాయక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గిరిజనులపై దాడులను అరికట్టాలే చర్యలు తీసుకోవాలని జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గర్మ మల్లికార్జున నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లత్తవరం గ్రామ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు నాయక్ పై దాడి చేసిన మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందును వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ జిల్లా ఎస్పీకి సోమవారం జిపిఎస్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున నాయక్,వైయస్సార్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ ఉరవకొండ మండలం,లత్త వరం తండా గ్రామానికి చెందిన ఎంపీటీసీ వెంకటేశులు నాయక్ పై దాడికి పాల్పడిన గోవింద పై చర్యలు తీసుకోకపోతే ఎస్పి ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా



చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందు నాయక్,లత్తవరం తండా సర్పంచ్ నాగరాజు నాయక్ ,ప్రసాద్ నాయక్, ఆర్ ఆంజనేయులు నాయక్, సుంక నాయక్, లక్ష్మణ నాయక్, వీరస్వామి నాయక్,కాశీ నాయక్ వార్డు మెంబర్ కుమారస్వామి నాయక్ ఆదిత్య లక్ష్మణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వరుని సన్నిధిలో అఖండ2 తాండవం టీం దర్శనం

అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 08: మండల పరిధిలోని శ్రీ శైవ క్షేత్రం పురాతన ప్రసిద్ధిగాంచిన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి ని రాష్ట్ర ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షులు అనంతపురం జగన్ మరియు నందమూరి అభిమాన సంఘం తాలూకా అధ్యక్షులు కోట్ల రంగే గౌడ నందమూరి బాలకృష్ణ అభిమానులు మడకశిర క్యాంపు కార్యాలయం సభ్యులు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ కో కన్వీనర్, ఎన్.బి.కె ఫ్యాన్స్ సెక్రెటరీ నందమూరి అభిమాని మంజు తారక్ తో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ బాబు నటించిన అఖండ టు తాండవం విజయం సాధించాలని అఖండ టు తాండవం సినిమాలో ఉపయోగించిన త్రిశూలం కు ప్రత్యేక పూజలు స్వామివారి సన్నిధిలో చేశారు. అలానే నియోజకవర్గం మడకశిర పట్టణ కేంద్రం నందు ప్రపంచ అందుల క్రికెట్ టి20 కెప్టెన్ దీపిక



ను సన్మానించడానికి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సాయికుమార్, మంత్రి సవితమ్మ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లను మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు మురళి, బాబు, నంజుండ, లోకేష్, శివ, శరత్ కుమార్, నవీన్ చౌదరి, సాయికుమార్, కర్నాటక రాష్ట్రం బాలయ్య అభిమానులు పరిటాల వెంకటేష్, రవీంద్ర, ప్రవీణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.